1

నవతెలంగాణ

మెదక్

సోమవారం | 09 సెప్టెంబరు 2024 | www.navatelangana.com

కనుకారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొన్నం



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని రాంచంద్రాపూర్ గ్రామానికి చెందిన బొబ్బల కనకారెడ్డి ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కనకారెడ్డి మృతి పార్టీకి తీరని లోటని ఆయన కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య గ్రామశాఖ అధ్యక్షుడు రాజు, కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, బస్వరాజు శంకర్, సీనియర్ నాయకులు మంజులరెడ్డి, బందెల బాలకిషన్, చింతకింది శంకరయ్య, తిరుపతిరెడ్డి, గూడ స్వామి, ముల్కల అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

ఈత చెట్ల మొలకలు నాటడంలో ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం



కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్‌లో ఈత, తాటి చెట్లు నాటడంలో ఎక్సైజ్ శాఖ తీవ్ర నిర్లక్ష్యం చేసిందని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలిపారు. ఎండాకాలంలో నిప్పు అంటుకుని తాటి ఈత చెట్లు కాలిపోవడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని ఐదు సంవత్సరాలకు కల్లు పారే 200 హైబ్రిడ్ ఈత మొలకలు తెప్పించారన్నారు. గీతా కార్మిక సొసైటీకి 1000 ఈత మొలకలు ఇప్పించారన్నారు. వర్షాకాలం ముగుస్తున్న ఇప్పటికీ ఇటు ఎక్సైజ్ శాఖ,పట్టణ సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్లు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. మొక్కలు నాటడం సొసైటీ అధ్యక్షుడు కు ఇష్టం లేకపోతే ఎక్సైజ్ శాఖ వెంటనే వేరే గ్రామానికి ఇవ్వాలని ఎక్సైజ్ సిఐని కోరినట్లు తెలిపారు .ఇప్పటికే ఈత మొలకల్లో సగం మటుకు చనిపోవడం జరిగిందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వం ఇచ్చిన కొత్త ఈత మొలకలు దాదాపు అన్ని గ్రామాలలో గీతా కార్మికులు నాటడం జరిగిందనీ హుస్నాబాద్ లో మాత్రం సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్లు, ఎక్సైజ్ శాఖ గీతా కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. గీతా కార్మికుల సమస్యలు పట్టించుకోనప్పుడు అధ్యక్షులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవ తెలంగాణ- కౌడిపల్లి

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలో చదువుకున్న విద్యార్థులు 2006 అండ్ 2007 బ్యాచి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రధానోపాధ్యాయులు సంగమేశ్వర్, ఉపాధ్యాయులు శ్రీనివాస చారి, చంద్రశేఖర్ శర్మ, నాగరాజు, రవీందర్, సలీమా, పీఈటీ శ్రీధర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాణిక్య, అశోక్, హనుమ గౌడ్, అంజనేయులు, వనమాల రాజు, జక్కుల రాజశేఖర్, విష్ణు, చెప్యాల వెంకటేశం, నందిని, జ్యోతి, భార్గవి, రజియా, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారుల

పర్యవేక్షణ కరువు



- వివిధ కారణాలతో చుట్టపు చూపుగా వస్తున్న స్పెషల్ అధికారులు.
- సమస్యల వలయంలో చిక్కుకున్న పల్లెలు.
- వేధిస్తున్న త్రాగునీరు. పారిశుద్ధ్య సమస్య తదితర ఇబ్బందులు

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

గ్రామాల్లో పలు సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ముఖ్యంగా త్రాగునీరు పారిశుద్ధ్యం వంటివి నిత్యం వేధిస్తున్నాయి. గ్రామాలకు ప్రత్యేక అధికారులను కేటాయించిన ప్రభుత్వం వారు నిత్యం పర్యవేక్షణ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. కాగా ఆయా గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు వివిధ శాఖలకు చెందినవారు కావడంతో వారి శాఖాపరమైన విధులు సైతం అతి ముఖ్యం కావడంతో ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు బాధ్యతలు తీసుకున్న అధికారులు తప్పనిసరి పరిస్థితుల్లో తమకు వీలున్నప్పుడు వారికి కేటాయించిన గ్రామాలకు వస్తూ పోతున్నారు. దీంతో తాజాగా గ్రామాల్లో ఉత్పన్నమవుతున్న తాగునీటి ఎద్దడి పారిశుద్ధ సమస్యలతో పాటు రుణమాఫీ లబ్ధిదారులు రైతు భరోసాలపై ప్రజలు గ్రామ పరిశీలనకు వచ్చిన అధికారులను నిలదీస్తున్నారు. గ్రామాలలో పన్ను వసూలు వంటి విషయాలలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మండలంలో స్పెషల్ అధికారులకు ఒక్కొక్కరికి రెండు మూడు గ్రామాల చొప్పున కేటాయించారు. పెద్ద శంకరంపేట మండలంలో 27 గ్రామపంచాయతీలు 43 వేల జనాభా ఉంది జనాభా ప్రాతిపదికన 8 మంది ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించారు. కానీ వారు తమ శాఖాపరమైన పనులు చూసుకుని గ్రామాలకు వెళ్లాలంటే ఇబ్బందులు పడక తప్పడం లేదు. దీంతో గ్రామాలలో సమస్యలపై నిత్యం వారి పర్యవేక్షణ ఉండడం లేదు. ఇప్పటికే మండలంలో వివిధ గ్రామాలలో తాగునీటి ఎద్దడి ఏర్పడింది. సమయానికి త్రాగునీరు రాక పారిశుద్ధ్య పనులు మురికి కాలువలు శుభ్రం లేకపోవడంతో గ్రామాలలో దోమలతో రోగాల బారిన పడుతున్నారు. ప్రత్యేక అధికారులు చుట్టపు చూపుగా వస్తూ వెళుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటివరకు గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అంటున్నారు.,

పర్యవేక్షణ ఇబ్బందిగా ఉంది.



మూడు గ్రామాలకు ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించారు. పైగా రెవిన్యూ విధులు నిర్వహిస్తున్న తరుణంలో తాజాగా వర్షాకాలం కావడంతో సమస్యలు అదనంగా ఉన్నాయి. దీ ంతో పారిశుద్ధ్య సమస్య గ్రామాల పర్యవేక్షణ ఇబ్బందిగా ఉంది. అయినా సమస్యలు పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తున్నా.

ఆర్ఐ శరణప్ప

ఆదేశాలు పాటించాల్సిందే.



గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు తమ విధులు కచ్చితంగా నిర్వహించాల్సిందేనని, తమ శాఖ విధులతో పాటు గ్రామాలను సందర్శించాలి. గ్రామ సమస్యలను పరిష్కరించాలి. పారిశుద్ధ్య పనులపై ఎప్పటికప్పుడు కార్యదర్శులతో మమేకమై ఇలాంటి సమస్యలు లేకుండా చూడాల్సి బాధ్యత పప్రత్యేక అధికారులదే

ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా

వినాయక నిమజ్జనం రోజు డీజేలకు అనుమతి లేదు



నవతెలంగాణ-మర్కుక్

సుప్రీంకోర్టు ఆదేశానుసారం డిజిలకు ఎలాంటి పర్మిషన్ లేదని, గణేష్ మండపాల వద్ద డీజేలు పెట్టొద్దని మర్కుక్ ఎస్ఐ దామోదర్ సూచించారు. మండలంలో ఉన్న డీజే షాపు యజమానులతో మర్కుక్ పోలీస్ స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనం కార్యక్రమంలో డిజేలు పెట్టవద్దని తెలిపారు. శబ్ద కాలుష్యం పెరిగే అవకాశం ఉందని, డీజేలు ఉపయోగించ వద్దన్నారు. వాటి స్థానాలలో సాధారణ శబ్దం వచ్చే రెండు బాక్సులను ఉపయోగించాలని సూచించారు. పోలీసుల సలహాలు, సూచనలు పాటించి షాపు యజమానులు సహకరించాలని తెలిపారు. ఎవరైనా డీజేలు పెడితే చట్ట ప్రకారం కేసు నమోదు చేసి సీజ్ చేస్తామని హెచ్చరించారు.

వరదనీటిలో కొట్టుకుపోయిన యువకుడు మృతి



నవతెలంగాణ-న్యాల్‌కల్

భారీ వర్షాల నేపథ్యంలో వరద నీటిలో నుంచి కల్వర్టు పై వెళ్తున్న ఓ యువకుడు బైక్‌తో సహా కొట్టుకునిపోయి మృతి చెందాడు. హద్నూర్ ఎస్సై రామునాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. రవీందర్ (36) అనే యువకుడు శంకరంపేటలోని బంధువుల ఫంక్షన్‌కు వెళ్లి అదేరోజు రాత్రి 11 గంటలకు బైక్‌పై అమీరాబాద్‌కు బయల్దేరాడు. ఈ క్రమంలో చాల్కి-చీకుర్తి రోడ్డులోని చౌటకూరు వాగులో ప్రమాదవశాత్తు రవీందర్ బైక్‌తో సహా కల్వర్టు నీటిలో కొట్టుకుపోయి మృతి చెందాడు. మృతుడి తండ్రి రాంచందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

విషయం తెల్సుకుని.. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నాయకులు డాక్టర్



ఉజ్వల రెడ్డి సహకారంతో కాంగ్రెస్ మండల యువ నాయకులు.. రవీందర్ కుటుంబాన్ని పరామర్శించి రూ.25,000 ఆర్థిక సాయం అందజేశారు.పరామర్శించిన వారిలో కాంగ్రెస్ మండల యువ నాయకులు నాగిరెడ్డి, కిరణ్ కుమార్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, రాజేష్, ముసు పటేల్, ఆజం పటేల్, రియాజ్, దత్తు, సమీయొద్దిన్, ఫయీం తదితరులు ఉన్నారు.

వినాయక మండపాలను సందర్శించిన ఏసీపీ

సూచనలు, సలహాలు,పాటించాలి.
గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి,సిఐ సైదా.



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి, సీఐ బి.సైదా సందర్శించారు. ఆదివారం మండపాల ఆర్గనైజర్లు, కార్యవర్గ సభ్యులకు సూచనలు,సలహాలు చేశారు. పోలీస్ డిపార్ట్మెంట్ తరపున తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. ఆనందోత్సవాల మధ్య ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు ఇవ్వకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ డిపార్ట్మెంట్ అధికారులకు సంబంధించిన నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏ చిన్న సమస్య ఉన్న ఆ డిపార్ట్మెంట్ అధికారికి ఫోన్ చేసి తెలపాలని పేర్కొన్నారు. వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రులు జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,గంగిశెట్టి రవీందర్,గోలి సంతోష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు కూలిన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు

నవతెలంగాణ-కొండాపూర్

ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు ఎంతోమంది పేదల ఇండ్లు కూలిపోయాయని.. వారికి వెంటనే ఇందిరమ్మ ఇండ్లు కేటాయంచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు డిమాండ్ చేశారు. పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మల్కాపూర్ గ్రామంలో పార్టీ బృందం ఆదివారం పర్యటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎంతోమంది నిరాశ్రయు లయ్యారని.. వారందరినీ వెంటనే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇండ్లు కూలిన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. మల్కాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ సలీం ఇల్లు మొత్తం కూలి పోయిందని.. బాధితుడిని వెంటనే ఆదుకోవా లన్నారు. అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారన్నారు. వరద ఉధృతికి ఎన్నో పంటలు దెబ్బతిన్నాయన్నారు. వెంటనే సంబంధిత అధికా రులు క్షేత్రస్థాయి పర్యటన చేసి.. ప్రభుత్వానికి పంపాల న్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాల న్నారు. పేదల పక్షాన న్యాయం జరిగే వరకు పార్టీ పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) కొండాపూర్ మండల కార్యదర్శి రాజయ్య, మండల నాయకులు బాబురావు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



నష్టపరిహారానికి పగడ్బందీగా చర్యలు

- ప్రజలు ఎవరు అధైర్యపడవద్దు
- ప్రభుత్వం అండగా ఉంది
- క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

భారీ వర్షాలకు నష్టపోయిన ఇండ్లకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు అన్నారు. భారీ వర్షాలకు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సంబంధిత అధికారులతో కలిసి ఆదివారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించి అధిక వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎవరు అధైర్యపడవద్దని ప్రభుత్వం అండగా ఉందని హవేలీ ఘనపూర్ మండలంలో భారీ వర్షాలకు 25 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని,01 పూర్తిస్థాయిలో నష్టం వాటిలిందని తెలిపారు. కూలిపోయే దశలో ఉన్న ఇండ్లలో నివసించే వారికి వెంటనే ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ భవనాలలో పునరావాసం కల్పించాలన్నారు. కూలిపోయిన ఇండ్లకుగాను ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో భారీ వర్షాలు వరద నష్టాన్ని యుద్ధ ప్రాతిపదికన అంచనా వేసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని వివరించారు. గ్రామంలో ప్రజలు వ్యక్తిగత శారీరక, పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించి సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాన్నారు. జిల్లా పంచాయతీ అధికారి , వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో ప్రజలను జ్వరాలు బారిన పడకుండా రక్షించడానికి పగడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నవీన్ కుమార్, సంబంధిత అధికారులు, నాయకులు మేకల సాయిలు, రామచంద్రర రెడ్డి, రామచంద్రం, సిద్ధిరాములు ప్రజలు పాల్గొన్నారు.

10 నుంచి వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

- వారోత్సవాలను జయప్రదం చేయాలి
- కేవల్ కిషన్ భవన్‌లో పుస్తక ఆవిష్కరణ
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం



నవ తెలంగాణ-మెదక్ టౌన్

వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను సెప్టెంబర్ 10 నుంచి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం తెలిపారు వారోత్సవాలను విజయవంతం చేసేందుకుగాను ఆదివారం కేవల్ కిషన్ భవన్‌లో పుస్తక ఆవిష్కరణ కావించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ తెలంగాణా పోరాటం 1946-51 మధ్యన కమ్యూనిస్టుల నాయకత్వంలో ఏడవ నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం జరిగిందని తెలిపారు. ఈ పోరాటంలో నాలుగున్నర వేల మంది తెలంగాణ ప్రజలు తమ ప్రాణాలు కోల్పోయారన్నారు. ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు, దేశ్ ముఖ్‌లు, జమీందారులు, దొరలు గ్రామాలపై పడి నానా అరాచకాలు సృష్టించారని తెలిపారు. ఫలితంగా ఆనాటి నుంచి కమ్యూనిస్టుల వైఖరిలో మార్పు వచ్చిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి మూలాలు నిజాం నిరంకుశ పాలనలో ఉందని చారిత్రికులు పేర్కొన్నారు. హైదరాబాద్ రాజ్యంలో పాలకుడు ఏడో నిజాం ఉస్మాన్ అలీఖాన్ స్థాయి నుంచి గ్రామాల్లోని దొరల వరకూ సాగిన అణచివేత విధానాలకు నిరసనగా ఈ పోరాటం మొలకెత్తిందని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రజలపై బలవంతులైన దొరలు, ఇతర శక్తులు దౌర్జన్యం చేయడాన్ని అడ్డుకోలేదని అన్నారు. 1830ల్లోనే హైదరాబాద్ రాజ్య స్థితిగతుల గురించి తన కాశీయాత్ర చరిత్రలో వ్రాసిన తొలి తెలుగు యాత్రాచరిత్రకారుడు ఏనుగుల వీరాస్వామయ్య ఈ విషయాలు ప్రస్తావించారని తెలిపారు. గ్రామాలపై పెత్తనం వహించే దొరలకు, గ్రామాధికారులకు గ్రామాల్లోని వివిధ వృత్తులవారు వెట్టి చాకిరీ చేసే పరిస్థితులు నిజాం పాలన కాలంలో నెలకొన్నాయన్నారు.

తెలంగాణా సాయుధ పోరాటం ప్రారంభమయ్యాక ప్రజలను ఉత్తేజపరిచే పోరాట గీతాల్లో కూడా విరివిగా వెట్టిచాకిరీ సమస్య చోటుచేసుకుందన్నారు. అధిక వడ్డీలతో దోపిడీ చేసి భూవసతి దోచుకోవడం, ఎక్కువ భూములు కొందరు భూస్వాముల వద్దే ఉండిపోయి సామాన్య రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడం వంటి స్థితిగతులు ఈ పోరాటానికి మూలకారణమని పలువురు కమ్యూనిస్టు చరిత్రకారులు, ఉద్యమకారులు పేర్కొన్నారు. ఈ వాదన ప్రకారం తెలంగాణా సాయుధ పోరాటం భూమి కోసం, భుక్తి కోసం సామాన్యుల తిరుగుబాటు ప్రపంచంలోని రైతుల తిరుగుబాట్లన్నిటిలోకీ అగ్రస్థానం పొందిందనీ తెలంగాణా సాయుధ పోరాటం చూసి ప్రపంచమే విస్తుపోయిందనీ పుచ్చలపల్లి సుందరయ్య వంటి కమ్యూనిస్టు నేతలు పేర్కొన్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ సాయుధ పోరాటం దినోత్సవాన్ని విమోచన దినోత్సవంగా పిలుపునిచ్చింది. బీజేపీ ఈ దినోత్సవాన్ని హిందూ ముస్లింల మధ్య చిచ్చుపెట్టే విధంగా చూస్తుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలని ప్రజలందరూ తెలుసుకోవాలని అలాగే పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టుకున్నారు..రిపోర్టరంటే వదిలేశారు..!

- అక్రమ ఇసుక రవాణ ట్రాక్టర్‌పై టాస్క్ ఫోర్స్ పోలీసుల ఉదారత
- టాస్క్ ఫోర్స్ తీరుపై పలువురు ట్రాక్టర్ల యాజమానుల విమర్శలు
- సమన్యాయం పాటించడంలేదని ఆరోపణలు మానవత్వం దోరణి అవలంబించామని అధికారుల ప్రకటన




నవతెలంగాణ-బెజ్జంకి

వినాయక చతుర్థి ప్రభుత్వ సెలవు దినం. మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామ మోయతుమ్మెద వాగు నుంచి ఇసుక అక్రమ రవాణ సాగింది. శనివారం ఇసుక అక్రమ రవాణ చేస్తున్న ట్రాక్టరును టాస్క్ ఫోర్స్ పోలీసులు మండల పరిధిలోని దాచారం గ్రామ స్టేజ్ వద్ద పట్టుకుని ట్రాక్టర్ యాజమాని రిపోర్టరంటే ఉదారత చూపించి లక్షణంగా వదిలేసినట్టు సమాచారం. రిపోర్టరని చెబితే ఇసుక అక్రమ రవాణ చేస్తున్న ట్రాక్టరును టాస్క్ ఫోర్స్ పోలీసులు వదిలేయడం సమన్యాయం పాటించకపోవడమేనని ఆయా ట్రాక్టర్ల యాజమానులు విమర్శించారు. వివక్షతకు మారుపేరుగా సిద్దిపేట జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు నిలుస్తున్నారని ట్రాక్టర్ల యాజమానులు ఆరోపించారు. ప్రభుత్వ సెలవు రోజు ఎలాంటి అనుమతుల్లేకుండా అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న ట్రాక్టరును పట్టుకుని రిపోర్టరంటూ చెబితే వదిలేశారనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులను వివరణ కోరగా అక్రమ ఇసుక రవాణ చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నామని..దాచారంలో మా బంధువుల ఇంటి నిర్మాణానికి తరలిస్తున్నానని రిపోర్టర్ తెలుపడంతో ఇంటి నిర్మాణం వద్దకు టాస్క్ ఫోర్స్ పోలీసుల బృందం క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించినట్టు తెలిపారు. బంధువుల పేరున మండలంలో అక్రమ ఇసుక రవాణ కొనసాగుతుండడం గమనార్హం. ఎట్టకేలకు టాస్క్ ఫోర్స్ అధికారులు స్పందించి మహిళా ఇంటి నిర్మాణానికి ఇసుక తరలిస్తున్నారని నిర్ధారణతో మానవత్వ దోరణితో ట్రాక్టర్ వదిలిపెట్టినట్టు ప్రకటనలో వివరణ ఇచ్చారు,

టాస్క్ ఫోర్స్ పోలీసుల మానవత్వంపై విమర్శలు

అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణను అరికట్టడానికి విధులు నిర్వర్తించేలా ఏర్పాటుచేసిన ప్రత్యేక విభాగం టాస్క్ ఫోర్స్.అక్రమ ఇసుక రవాణను అరికట్టాల్సిన టాస్క్ ఫోర్స్ అధికారులు దురభిప్రాయం లేదని వెల్లడిస్తూనే..మానవత్వ దోరణితో ట్రాక్టరును వదిలిపెట్టామని వెల్లడించడం విమర్శలకు తావిస్తుంది. టాస్క్ ఫోర్స్ పోలీసులు దాచారం గ్రామంలో ప్రదర్శించిన మానవత్వ దోరణిని మండలంలోని అయా గ్రామాల్లో ఇండ్లు నిర్మించుకుంటున్న పలువురిపై, నిరుపేదలపై ప్రదర్శించి ఉచితంగా ఇసుక సరఫరా చేసేలా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

కూలిన ఇళ్లను పునః పరిశీలించిన ఏఈ



నవతెలంగాణ-నార్సింగి

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా పలు ఇల్లు పాక్షికంగా, పూర్తిగా కూలాయి. ప్రభుత్వం తరపున సహాయం కోసం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలం నుంచి 11 దరఖాస్తులు రాగా ఇదివరకే స్థానిక తహశీల్దార్ షేక్ కరీం, ఆర్.ఐ నవీన్ రావులు బాధితుల ఇళ్లను తనిఖీ చేసి నివేదికను పై అధికారులకు పంపారు. ఆదివారం ఏఈ పీఆర్ మధు బాధితుల ఇళ్లను పునః పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ షేక్ కరీం, ఆర్.ఐ నవీన్ రావు కార్యాలయ సిబ్బంది ఏఈ పీఆర్ మధు తో పాటు పునః పర్యవేక్షణ లో ఉన్నారు.

లింగేశ్వర ఆలయ ద్వారస్థాపనకు హాజరైన మంత్రి పొన్నం



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని గొట్లమిట్ల గ్రామంలో శ్రీ వరసిద్ధి లింగేశ్వర స్వామి ఆలయ ద్వారస్థాపన కార్యక్రమానికి ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణుల మంత్రోత్సవాల నడుమ ద్వారస్థాపన కార్యక్రమానికి నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 800 సంవత్సరాల క్రితం కాకతీయ మహారాజులచే నిర్మించబడిన శ్రీ వరసిద్ధి లింగేశ్వర దేవస్థానం ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని లింగేశ్వర స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. అలాగే నారాయణపూర్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు, వృద్ధులతో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ముచ్చటించారు. వరదలతో పొలాల్లోకి నీరు చేరుతుందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కొద్దిరోజులలోనె మరమ్మత్తులు చేస్తామని మంత్రి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, బస్వరాజు శంకర్, సీనియర్ నాయకులు మంజులరెడ్డి, బందెల బాలకిషన్, చింతకింది శంకరయ్య, తిరుపతిరెడ్డి, గూడ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

12 న దుబ్బాకలో అమరవీరుల సంస్మరణ సభ

- జయప్రదం చేయాలని పిలుపు
- సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాకలో ఈనెల 12న నిర్వహించే అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్దగుండవెళ్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికులతో కలిసి అమరవీరుల సంస్మరణ సభ కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల సంస్మరణ సభ దుబ్బాక లో సెప్టెంబర్ 12వ తేదిన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు సాగిన మహత్తర వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని అన్నారు. ఈ ప్రాంతం హైద్రాబాద్ సంస్థానం నిజాంనవాబు నిరంకుశ పాలనలో ఉండేదనీ అప్పటి తెలంగాణలోని గ్రామాల్లో వెట్టి చాకిరి, భూస్వామ్య, పటేల్, పట్వారీ వ్యవస్థకు వ్యతిరేఖంగా, బాంచెను దొర నీకాల్మొక్తా అనే రోజులు పోవాలని, దున్నేవాడికే భూమి కావాలని సాగిన మహత్తర వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు, ప్రజలు 4500 మంది ప్రాణాలర్పించారనీ గుర్తు చేశారు. రైతాంగ సాయుధ పోరాటం వెట్టి చాకిరి, జాగీర్ దార్లు, జమీందార్లు, భూస్వాముల దోపిడి, దౌర్జన్యాల నుంచి ప్రజలను విముక్తి చేసిందనీ తెలిపారు. తెలంగాణ పల్లెలను దొరలు, భూస్వాములు, నిజాం రజాకార్ల నుంచి విముక్తి కల్పించి 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర, కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండాదనీ అన్నారు. ఈ పోరాట స్ఫూర్తితో దేశమంతా రైతాంగం, ప్రజలు పోరాటాలు చేశారనీ, తెలంగాణ ప్రాంతంలో నిజాం నిరంకుశత్వం, భూస్వాములకు వ్యతిరేకంగా దొడ్డి కొమురయ్య, చాకలి అయిలమ్మ ,షేక్ బందగీ, షోయబుల్లాఖాన్, ఏసిరెడ్డి నర్సింహ్మారెడ్డి, భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి, మల్లు స్వరాజ్యం, కేవల్ కిషన్ లాంటి ఎందరో త్యాగధనులు పోరాడారని గుర్తు చేశారు. ఈ పోరాటం కుల, మత ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరిని కమ్యూనిస్టు పార్టీ అధ్వర్యంలో ఐక్యం చేసి పోరాటాలు నిర్వహించారని తెలిపారు. కుల,మతాలతో సంబంధం లేకుండా ప్రజలందరూ ఆ పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సంస్మరణ సభ దుబ్బాకలో 12వ తేదీన నిర్వహిస్తున్నామని ఈ సంస్మరణ సభలో ఈ ప్రాంతంలోని కార్మికులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దగుండవెళ్లి భవన నిర్మాణ కార్మికులు బాలకిషన్, రాములు, ఎల్లం, గంగయ్య, లింగం, శంకరయ్య, నర్సింలు, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

పుల్కల్ లైన్‌మెన్‌కు ఉత్తమ సేవా అవార్డు

నవతెలంగాణ-పుల్కల్



విధి నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా అనునిత్యం ప్రజలకు సేవ చేసిన విద్యుత్ లైన్‌మెన్ సురేందర్ గౌడ్‌కు ఉత్తమ అవార్డు లభించింది. ఆదివారం రవీంద్ర భారతీలో నిర్వహించిన సభలో సురేం దర్ గౌడ్‌కు అవార్డు అందజేశారు. అన ంతరం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సురేందర్ గౌడ్ మాట్లాడు తూ.. ప్రభుత్వం తన పనిని గుర్తించి అవార్డు ఇవ్వడం ఎంతో గర్వంగా ఉంద న్నారు. అంతేకాకుండా మరింత పని బాధ్యత పెరిగిందన్నారు. తమకు ప్రతీ విషయంలో సహకరించిన పుల్కల్ మండల ప్రజలకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
సోమవారం | 09 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

అయోధ్యకు బంగారు, వెండి ధనస్సు..

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ

నవతెలంగాణ-రామచంద్రాపురం



పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని భారతినగర్ డివిజన్లోని ఎల్‌ఐజీలో ఉన్న దత్త పీఠంలో అయోధ్య రామమందిరానికి పంపెందుకు బంగారు, వెండి లోహాలతో తయారు చేసిన ధనస్సు, భానాలకి మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చల్లా శ్రీనివాస శాస్త్రి 13కిలోల వెండి, కిలో బంగారం తో దీనిని తయా రు చేయించారు. ఈ సందర్భంగా దాతను ఎంపీ అభినందించారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేష్, రాజశేఖర్‌రెడ్డి, అంజిబాబు, నర్సింగ్‌గౌడ్, రాముగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

1న మహాత్మ జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో ప్రజావాణి

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రతీ మంగళవారం, శుక్రవారం హైదరాబాద్ మహాత్మ జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల 10వ తేదీకి బదులుగా ఈనెల 11(బుధవానం)వ తేదీన నిర్వహించనున్నట్టు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఈనెల 10వ తేదీన ప్రజాభవన్‌లో ముఖ్యమైన సమావేశం జరుగుతున్న నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని 11వ తేదీకి వాయిదా వేసినట్టు కలెక్టర్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా నుంచి ప్రజాభవన్‌లో తమ సమస్యలపై అర్జీలు ఇచ్చే వారు బుధవారం వెళ్లాలని కలెక్టర్ తెలిపారు.



ఒకే కాన్పులో రెండు దూడలు

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని పెద్దమ్మగూడెం గ్రామానికి చెందిన రైతు వై.వెంకటేశంకు సంబంధించిన గేదే ఆదివారం ఒకే ఈతలో రెండు కవల దూడలకు జన్మనిచ్చినట్టు జిన్నారం వెటర్నరీ డాక్టర్ విశ్వ చైతన్య తెలిపారు. ఇది అరుదైన సంఘటన అని.. ఇలాంటివి వందల గేదెల్లో ఒకటి చోటు చేసుకుంటుందన్నారు. కాగా కవల దూడల్లో ఒకటి ఆడ దూడ రెండోది మగదూడ అని రైతు వెంకటేశం సంతోషం వ్యక్తం చేశారు.

ప్రతిభ విద్యానికేతన్‌లో ఎకో ఫ్రెండ్లీ గణేశా



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో గల ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ లో విద్యార్థులు ఎకో ఫ్రెండ్లీ గణేశా ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టి వినాయకుడి ప్రతి మను ఏర్పాటు చేసి గణనాధుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వ హించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎకో ఫ్రెండ్లీ గణేశాను ఏర్పాటు చేయడం పట్ల విద్యార్థులను ప్రిన్సిపల్ శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ విద్యార్థి అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఈఎంఐ పేరుతో కొత్త మోసాలు

నవతెలంగాణ-కంగ్టి



ఫ్రిజ్‌లు, ఏసీలు, కూలర్లు, వాషింగ్ మిషన్లను ఈఎంఐ ద్వారా అతి తక్కువ ధరకే అందిస్తున్నా మంటూ గ్రామాల్లో తిరుగుతున్న అనుమానిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై విజయ్‌కుమార్ సూచిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఈఎంఐ పేరుతో తక్కువ ధరకు విక్రయిస్తున్నామని నమ్మబలికి ప్రజల వద్ద నగదు వసూలు చేస్తున్నారన్నారు. అలాంటి బాధితులను ఎవరితోనూ చెప్పుకో లేని స్థితికి తీసుకెళ్లి అంచెలంచెలుగా డబ్బు లు గుంజేస్తారన్నారు. అలాంటి మోసా లపై ప్రజలు, చిరువ్యాపారులు అప్ర మత్తంగా ఉండాలని సూచిం చారు. తక్కువ ధర అని నమ్మి మోస పోవద్దని సూచించారు. ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని.. ఎవరికైనా అలాంటి వారు కనబడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.



ఊట్ల దాది గూడెంలో దొంగల హల్చల్

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని దాదిగూడెం ఓట్ల గ్రామాల్లో అర్ధరాత్రి పూట దొంగలు హల్చల్ చేశారు. ముసుగులు ధరించిన దొంగలు కొమ్ము విజయ్ ఇంట్లో చోరీకి పాల్పడి నాలుగు తులాల బంగారం, 30 కులాల వెండి ఆభరణాలు దోచుకెళ్లారు. దొంగలకు సంబంధించిన వీడియో సీసీ టీవీలో రికార్డు అయింది. ఆ దృశ్యాలు చూసిన ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కాగా బంధం కొమ్ము విజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు జిన్నారం ఎస్సై నాగలక్ష్మి తెలిపారు.



కలెక్టరేట్‌కు తరలి వెళ్లనున్న భూ నిర్వాసితులు

నవతెలంగాణ-న్యాల్‌కల్

డప్పూర్, మల్గి, వడ్డీ గ్రామాల్లో భూ సేకరణ నిలిపివేయాలని కోరుతూ.. ఫార్మాసిటీకి వ్యతిరేకంగా ప్రజావాణిలో ఫిర్యాదులు ఇచ్చేందుకు ఆయా గ్రామాల భూ నిర్వాసితులు నేడు సంగారెడ్డికి తరలివెళ్లనున్నారు. ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని ఫిర్యాదులు అందించనున్నట్టు భూనిర్వాసితులు మున్నూరు రవీందర్, సుభాష్ సేటు తెలిపారు.

దొంగతనాలకు పాల్పడుతున్న యువకుల అరెస్ట్

మూడున్నర తులాల బంగారం, బైక్ స్వాధీనం

వివరాలు వెల్లడించిన డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-న్యాల్‌కల్



ఖలీల్‌పూర్ గ్రామ శివారులో పట్టపగలే మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును ఎత్తుకెళ్లిన ఇద్దరి యువకులను పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను హద్నూర్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. జహీరాబాద్ శాంతినగర్‌కు చెందిన కురుసంగం సంగన్న ఆయన భార్య రుక్మితో కలిసి బైక్‌పై రేజింతల్‌లోని బంధువుల ఇంటికి ఓ ఫంక్షన్ కోసం బయల్దేరారు. అయితే గుర్తుతెలియని యువకులు బైక్‌పై కొత్తూరు(బి) షుగర్ ఫ్యాక్టరీ నుంచి సంగన్నను వెంబడించారు. ఈ క్రమంలో ఖలీల్‌పూర్ గ్రామ శివారులోని స్మశానవాటిక దగ్గర రుక్మిణి మెడలోంచి మూడున్నర తులాలు ఉన్న పుస్తెలతాడును ఆ యువకులు దొంగలించారు. దాంతో ఆమె పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. రూరల్ సిఐ జక్కుల హనుమంతు, ఎస్ఐ రామునాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఆదివారం ఉదయం రుక్మాపూర్ ఎక్స్ రోడ్ వద్ద ప్యాసింజర్ ఆటోలో ఇద్దరు వ్యక్తులు దిగి అనుమానాస్పదంగా రుక్మాపూర్ వైపు వెళ్తుండగా.. పోలీసులు పట్టుకుని విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. కర్ణాటక బీదర్ పట్టణానికి చెందిన సయ్యద్ మహమ్మద్(25), షేక్ నదియల్ (22) అనే ఆ ఇద్దరు యువకులు బంగారం దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నారు. దాంతో ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్టు డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. వారి వద్ద నుంచి రెండు టీ షర్టు, పల్సర్ బైక్ స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసును చాకచక్యంగా చేధించిన సీఐ హనుమంతు, ఎస్సైలు, క్రైమ్ టీం జైపాల్ రెడ్డి, నరసింహ, అస్లాం, హద్నూర్ పోలీస్ సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. విలేకర్ల సమావేశంలో హద్నూర్ ఎస్సై రామునాయుడు, ఝరాసంఘం నరేష్, పోలీసులు ఉన్నారు.

2001-02 బ్యాచ్ అపూర్వ సమ్మేళనం

- గురువులకు సన్మానం..
- పాఠశాలలో సీసీ కెమెరాలకు రూ.30 వేలు అందజేత

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2001-02లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు.. ఆదివారం స్థానిక పాఠశాలలో 'పూర్వ విద్యార్థుల సమ్మేళనం' నిర్వహించారు. 22 ఏండ్ల తర్వాత విద్యార్థులందరూ ఒకచోటకు చేరుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. చదువుకున్న సమయంలో విద్యాబుద్ధులు నేర్పిన గురువులు రాఘవులు, రాంచందర్, ఆకుల మాణయ్య,మల్లయ్య, మల్లారెడ్డి, ఆనంద్, సంజీవయ్య, వెంకటేశ్వర్లు, జగదీష్ బాబు, పాపయ్య, శకుంతల, మంజుల, ఫూల్ సింగ్, హమీద్‌లను పాఠశాలకు సాగరంగా ఆహ్వానించి వారికి శాలువా, పూలమాలను, మెమొంటోలు, చిరు కానుకలను బహూకరించి గురువుల ఆశీరా్వదం తీసుకున్నారు. తాము విద్యాబుద్ధలు నేర్పిన విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగడంతో గురువులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. మంచి మార్గంలో నడవాలని గురువులు సూచించారు. తాము చదువుకున్న పాఠశాలకు గురుగా ఏదైనా చేయాలన్న సంకల్పంతో పాఠశాల అధ్యాపక బృందం దృష్టికి తీసుకెళ్లడంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని చెప్పడంతో విద్యార్థులు స్పందించి రూ.30 వేలను సీసీ కెమెరాల కోసం అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జె. కృష్ణ, గోపీనాథ్, చింతకుంట శివ, వేల్పుగొండ అశోక్, మల్లేశం, కిషోర్, సుమన్, చంద్రశేఖర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రజలను ఆదుకోవాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

వర్షాలు,వరదల వల్ల నష్టపోయిన ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పటాన్‌చెరు పట్టణంలోని శ్రామికభవన్‌లో ఆదివారం నిర్వహించిన ఐడీఏ పాశమైలారం సీపీఐ(ఎం)శాఖ మొదటి మహాసభలో ఆయన మాట్లాడుతూ..వారం రోజులుగా వర్షాలు భారీగా కురుస్తున్నందున పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారన్నారు. వారిని ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకొని ప్రజలకు ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేశారు. భారీ వర్షాల వల్ల చాలా చోట్ల ఇండ్లు కూలిపోయాయని, ప్రమాదాలు జరిగాయని, మృతి చెందిన వారి కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. అలాగే వరదల వల్ల చెరువులు తెగిపోవడం, తీవ్ర వర్షాల వల్ల వాహనాలు వెళ్లలేని స్థితిలో ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారన్నారు. భారీ వర్షాలు, వరదల వల్ల అన్ని రకాలుగా నష్టపోయిన వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వచ్చి వెంటనే నిధులు కేటాయించి అన్ని పనులు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే భారీ వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయిన అన్ని పంటలకు నష్టపరిహారం చెల్లించాలని, నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని, వర్షాల వల్ల అంటువ్యాధులు, విష జ్వరాలు రావడానికి అవకాశం ఉందని, వ్యాధులు ప్రబలకుండా వైద్య సౌకర్యాలు, వైద్య క్యాంపులు వెంటనే నిర్వహించాలని, ఫాకింగ్ వెంటనే చేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని అన్ని రకాల మందులు ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉంచాలన్నారు. క్యాంపులను విస్తృతంగా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మహాసభలో సీపీఐ(ఎం) నాయకులు సుధాకర్, శాంత కుమార్, శ్యాంసుందర్, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-కొండాపూర్



గురుకుల విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా నాయకులు తలారి అర్జున్ అన్నారు. ఎస్ఎఫ్ఐ కొండాపూర్ మండల కమిటీ సమావేశాన్ని మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ.. కొండాపూర్ మండల వ్యాప్తంగా సంక్షేమ, గురుకుల, కస్తూర్బా హాస్టల్లో సర్వే చేసినప్పుడు తమ దృష్టికి ఎన్నో సమస్యలు వచ్చాయన్నారు. మండల పరిధిలో 5 హాస్టళ్ల సమస్యల వలయంలో ఉన్నాయని.. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నదని మండిపడ్డారు. సంక్షేమ రంగ హాస్టల్ విద్యార్థులకు సంక్షేమం కరువైందన్నారు. పెరిగినధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని.. పెండింగ్ కాస్మెటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించట్లేదని.. ఆహారంలో పురుగులు వస్తున్నాయని ఆరోపించారు. కనీస మౌలిక వసతులు లేవని, అకాల వర్షాల వల్ల విద్యార్థులు అనారోగ్యాల పాలు అవుతున్నారని మండిపడ్డారు. మెడికల్ చెక్‌అప్‌లు చేయడం లేదని, విద్యార్థులకు పెట్టెలు, దుప్పట్లు, ప్లేట్స్, ఇవ్వలేదన్నారు. కనీసం తాగడానికి మంచినీరు అందుబాటులో లేదని ఇలాంటి ఎన్నో సమస్యలను సర్వేలో విద్యా ర్థులు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు.హాస్టల్ విద్యార్థుల పట్ల అధికారులు, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల పట్ల ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నదని.. వెంటనే ప్రభుత్వం, అధికారులు చొరవ తీసుకొని సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలి, పెండింగ్ మేస్, కాస్మోటిక్ చార్జీలను ఇవ్వాలి, తరచుగా అధికారులు హాస్టలను సందర్శించాలన్నారు. లేని యెడల రానున్న రోజుల్లో విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశాంత్, కార్తీక్, ఉదయ్, శ్రీశైలం, శీను, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చిమ్ముల దేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గుమ్మడిదల



బీఆర్ఎస్ నాయకులు, గుమ్మడిదల ఆలయ కమిటీ జనరల్ సెక్రెటరీ చిమ్ముల దేవేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిజీఆర్ ట్రస్ట్ కార్యాలయంలో తాజా మాజీ వార్డు సభ్యులు కాలకంటి రవీందర్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు చిమ్ముల దేవేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఇలాంటి జన్మదినోత్సవాలను మరెన్నో జరుపుకోవాలని.. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వేద బ్రాహ్మణుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ ట్రస్ట్ చైర్మెన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మెన్ చిమ్ముల నరేందర్ రెడ్డి, నాయకులు రైతు సంఘం అధ్యక్షుడు పోచుగారి మోహన్ రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, సారెడ్డిగారి వెంకటరమణారెడ్డి, రవీందర్ రెడ్డి, చెన్నంశెట్టి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డీజే సౌండ్లకు అనుమతి లేదు

నవతెలంగాణ-మునిపల్లి



మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ మండపాలను ఎస్సై రాజేష్ నాయక్ సందర్శించి దర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ నాయక్ గణేష్ యువజన సంఘాలకు సూచన చేస్తూ డిజె సౌండ్లకు అనుమతి లేదని, పండగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. అలాగే తాటిపల్లి గ్రామంలోని ఓ మండపంలో తన సిబ్బందితో కలిసి వినాయకుని దర్శించుకున్నారు.

భావి పౌరులను తీర్చిదిద్దేది గురువులే

నవతెలంగాణ-జహీరాబాద్



విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని గుర్తించి.. వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాది కేవలం గురువులు మాత్రమేనని సెట్విన్ చైర్మెన్ ఎన్.గిరిధర్ రెడ్డి అన్నారు. ట్రస్మా ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన గురుపూజోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ పాఠశాలల్లో మెరుగైన విద్యను బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. నేడు సమాజంలో ఒక పౌరుడు ఏ రంగంలోనైనా రాణించగలుగుతున్నాడు అంటే అతని విజయం వెనకాల గురువు ప్రోత్సాహం పూర్తిస్థాయిలో ఉంటుందన్నారు. అక్కడున్న ఉపాధ్యాయులు కూడా ఏదో ఒక గురువు వద్ద విద్యను నేర్చుకొనే ఆ స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. విద్యాబోధనలో రోజురోజుకు వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యను భోదిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిదాలన్నారు. ట్రస్మా వారు జహీరాబాద్ నియోజకవర్గంలో చేపడుతున్న కార్యక్రమా లు ఎంతో అభినందనీయమని.. వారికి తమ సహాయ సత్కారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఎంఈఓ బసవరాజ్ మాట్లాడుతూ.. తక్కువ ఫీజులతో అన్ని వర్గాల వారికి విద్యను బోధిస్తున్న ట్రస్మా సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం నిబంధనలను ప్రతీ పాఠశాల నిర్వాహకులు పాటించాలన్నారు. అనంతరం రాష్ట్రస్థాయిలో అవార్డు పొందిన వికలాంగుడైన మాణిక్ ప్రభు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రస్మ అధ్యక్షులు కృష్ణారెడ్డి, శ్రీశైలం, గౌతం, చంద్రశేఖర్, లు ముఖ్య అతిథులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, మల్లికార్జున్, హయత్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అలిముద్దీన్ దంపతులు, ట్రస్మా సభ్యులు జనార్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, సంతోష్ ,విట్టల్ ,శంకర్ రెడ్డి, సునీల్, సౌరబ్ రెడ్డి, జాకీర్ హుస్సేన్ ఖయ్యూం ,విట్టల్ ,సునీత, సరోజ, అయ్యప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినయంతో కూడిన విద్య అవసరం



నవతెలంగాణ-జహీరాబాద్

నేటి పోటీ ప్రపంచంలో వినయంతో కూడిన విద్య అవసరమని సీఐటీ ఆటోమోటివ్ హెచ్‌ఆర్ రమేష్ రెడ్డి అన్నారు. స్థానిక ఎన్‌జీఓ కాలనీలోని శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన సభకు ముఖ్యఅతిథిగా రమేష్‌రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటుగా సమాజం గురించి అవగాహన కల్పించడం, సత్ప్రవర్తన రూపొందేలా తీర్చిదిద్దడం ఉపాధ్యా యుల కర్తవ్యమన్నారు. నేటి పోటీ ప్రపంచంలో పుట్టిన ప్రతీ చిన్నారికి ఆయన వయసు కంటే, బరువు కంటే అధిక మోతాదులో వారి పాఠ్యపుస్తకాలు ఉంటున్నాయన్నారు. ఇది విద్యార్థుల మేధస్సుపై ఎంతో ప్రభావాన్ని చూపుతున్నాయన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందిం చేందుకు కావాల్సిన పరిజ్ఞానాన్ని మనోమేథను కలిగించే విద్యను బోధించేందుకు ఉపాధ్యాయులు శాయశక్తుల కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రైమరీ పాఠశాల నుంచే జేఈఈ మెయిన్స్ అంటూ రకరకాల పేర్లతో విద్యార్థులపై మోయలేని భారాన్ని మోపుతూ.. చదువు అంటే విద్యార్థులు భయపడే రకంగా కొన్ని పాఠశాలలు విద్యాసంస్థలు వ్యవహరిస్తున్నాయని ఇది మంచి పరిణామం కాదన్నారు. ఇంత మహత్తర కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వహిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను సన్మాని స్తున్న శ్రామిక్ విజ్ఞాన కేంద్రం నిర్వాహకులను అభినందించారు. శ్రామిక్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి డా.కె.శివబాబు కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు. వ్యవస్థాపక ట్రస్టీ, మనలైబ్రరి నిర్వాహకురాలు డా.ఎ.విజయలక్ష్మి సభకు అధ్యక్షత వహించారు.సభలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఉపాధ్యా యుల ప్రాధాన్య తను వివరించే పాటలు పాడి, నృత్యం ప్రదర్శించారు. పలువురు ఉపాధ్యాయులు తమ అనుభవాలను సభికులతో పంచుకున్నారు. సన్మాన గ్రహీతలను శ్రామిక్ విజ్ఞానకేంద్రం నిర్వాహకులు శాలువాతో సత్కరించి, మెమొంటో, సర్టిఫికేట్, పుస్తకాలు, పూల మొక్క అందజేశారు. 25మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. రిటైర్డ్ టీచర్, నవోదయ కోచింగ్ నిర్వహకులు మోహన్‌రెడ్డి, రిటైర్డ్ టీచర్ పి.శామ్యూల్, టీజీఎంఆంయస్‌జెసి,అల్గోల్ ప్రిన్సిపల్ జంగం రాములు, టీజీయస్.డబ్యూ.ఆర్.యస్.జె.సి తెలుగు లెక్చరర్ శరణప్ప ఉప్పిన్, జెడ్పీహెచ్ఎస్ అసద్ గంజ్ పి.ఇ.టి రాజకుమార్, జహీరాబాద్ ప్రిన్సిపల్ కె.శేఖర్ రెడ్డి, షాహిన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ అబ్దుల్ ఫుర్ఖాన్, గవర్నమెంట్ డిగ్రి కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ యస్. రాములు తదితరులను నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్ర మంలో మేనేజింగ్ ట్రస్టీ బి.రాంచందర్, ట్రెజరర్ యస్. మహిపాల్, ఆర్గనైజింగ్ కమిటి సభ్యులు వెంకటేశం, వలి టీచర్, యూసుఫ్ టీచర్, రామచంద్రయ్య టీచర్, కోస్గి లక్ష్మి టీచర్, పూలమ్మ శ్వేత, నర్సింలు, అశోక్ సిరిసి, శ్రీనివాస్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

సీడెడ్ కోఆపరేటివ్ సొసైటీలోని రైతు రుణాలు మాఫీ చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సీడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీలో ఉన్న రైతుల రుణాలన్నీ వెంటనే మాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సంగారెడ్డిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 16 సీడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీలో సుమారు 8 వేల మంది రైతులు ఉన్నారు .వీరి యొక్క పంట రుణమాఫీ కాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్‌బీహెచ్, ఎస్‌బీఐ బ్యాంకుల వారు రుణాలను రెన్యువల్ చేయకపోవడంతో మాఫీ కాలేదన్నారు. డీసీసీ బ్యాంకు పరిధిలో ఉన్న కోపరేటివ్ సొసైటీ రుణాలు అన్ని మాఫీ అయ్యాయన్నారు. రైతుల తీసుకున్న పంట రుణాలు అన్నీ వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం. నర్సింలు, పార్టీ నాయకులు ఎన్. శ్రీనివాస్, రాజయ్య, మల్లయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలి



నవతెలంగాణ-సిర్గాపూర్

ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని.. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని కోరుతూ సిహెచ్‌లో మెడికల్ ఆఫీసర్‌కు యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు భారతి మాట్లాడుతూ.. ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. వారికి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని.. పర్మినెంట్ చేయాలని, ఈఎస్ఐ-పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆరు నెలలు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 20 రోజులు క్యాజువల్ సెలవులు మరియు పని భారం తగ్గించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. ఛలో కమిషనర్ కార్యాలయం ముట్టడించిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి వేతనాలు పెంచే విధంగా చూస్తామని హామీ ఇచ్చిందని.. వెంటనే ఆ హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఎలక్షన్ సమయంలో చేసిన డ్యూటీ డబ్బులు ఇవ్వాలని.. అన్ని రకాల పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు. లేని యెడల ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

ఘనంగా గణనాథుడికి పూజలు


నవతెలంగాణ-సదాశివపేట



వినాయక చవితి సందర్భంగా శ్రీ కృష్ణనగర్ కాలనీలో తొలి పూజలో పాల్గొన్న శివాజీ యూత్ అసోసియేషన్ గణనాథుడు షేర్ దోడి సంగ న్న గారి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుండు రవి, రాము, బిక్షపతి, కొత్త రమేష్, పవన్, కిట్టు, బబ్లు, మహేష్, సంగమేష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మండలంలోని చాల్కి, మెటల్‌కుంట, హద్నూర్, రేజింతల్, ముంగి, న్యాల్ కల్, చినిగిపల్లితో పాటు పలు గ్రామాల్లో ఉత్సవ కమిటీ యువజన సంఘాలు, చిన్నారులు గణేష్ మండపాలను ఏర్పాటు చేసి.. ఘనంగా పూజలు చేశారు. మండపాలను పూలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి.. చిన్నారులు సంతోషంగా మండపాల వద్ద గడిపారు. ఉత్సవ కమిటీలు భక్తులు పలు చోట్ల అన్నదాన ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జహీరాబాద్ రూరల్ సీఐ హనుమంతు, ఎస్ఐ రామునాయుడు ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు.

పుల్కల్ : పుల్కల్ వివేకానంద యూత్ ఆధ్వర్యంలో యువకులు భారీ గణపతిని ప్రతిష్టించారు. అందరి సహాయ సహకారాలతో ముఖ్యంగా ముస్లిం మైనార్టీ కాలనీలో అతిపెద్ద గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించడం ఎంతో సంతోషంగా ఉన్నదని కాలనీవాసులు తెలిపారు. కులమతాలకు అతీతంగా ఆనందోత్సవాల మధ్య ప్రతీయేడు పండగ జరుపుతున్నామన్నారు. ప్రతిష్టాపన జరిగిన తర్వాత రెండోరో జైన ఆదివారం పలువురు ప్రత్యక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు బెస్త గణేష్, ఉపా ధ్యక్షులు ఈ సోజిపేట పాండు యాదవ్, ప్రధాన కార్యదర్శి మంగలి నాగరాజు, సంయుక్త కార్యదర్శి కంబలపల్లి సురేష్, కార్యవర్గ సభ్యులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



జిన్నారం : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వినాయక చవితి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో సాంప్రదా యబద్ధంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన జిన్నారంతో పాటు శివానగర్ సోలక్ పల్లి ఊట్ల దాది గ్రామాల్లో భజనలు కీర్తనలతో లంబోదరుడి మండపాలు భక్తుల సందడి వాతావరణంతో కనిపించాయి.



నవతెలంగాణ
మెదక్
సోమవారం | 09 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

పోడు భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గౌరీ



నవతెలంగాణ-వెల్దుర్తి

స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని టీపీసీసీ కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధి బండ పోచంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆవుల రాజిరెడ్డి మాట్లాడారు. పోడు భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సీపీఐ(ఎం) మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ ఆయనకు అందజేశారు. పోడు భూముల సమస్యలను సత్వరమే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేస్తామన్నారు.

సోమవారం యథావిధిగా ప్రజావాణి నిర్వహణ

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో యథావిధిగా ప్రజావాణి కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు, సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి యథావిధిగా కొనసాగుతుందని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జిల్లా ప్రజల నుంచి వినతులు స్వీకరించి సమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తామన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు

కూలిన గృహాలను పరిశీలించిన తహశీల్దార్

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెద్ద శంకరంపేటలో కూలిపోయిన గృహాలను ఆదివారం తహశీల్దార్ గ్రేసీ బాయ్ పరిశీలించారు. పెద్ద శంకరం పేటలో మొత్తం 14 గృహాలను పరిశీలించామని వీరికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించారు. కాగా పెద్ద శంకరంపేటలోని బొగ్గుల భాగమ్మకు చెందిన ఇల్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాక్షికంగా కూలిపోవడంతో పాటు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉండడంతో వారి కుటుంబాన్ని సమీప బీసీ కమ్యూనిటీ హాల్‌లో తరలించి అన్ని సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటరాములు, జూనియర్ అసిస్టెంట్ నిర్మల, సిబ్బంది ఆనంద్ కుమార్, భాగయ్య తదితరులు ఉన్నారు.

ఇంటి పైకప్పు కూలి మహిళ మృతి



నవతెలంగాణ-టేక్మాల్

ఇంటిపై కప్పు కూలి మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం టేక్మాల్ గ్రామానికి చెందిన మంగళ శంకరమ్మ (70) ఇంట్లో నిద్రిస్తుండగా ఆదివారం అర్ధరాత్రి ఇల్లు కూలింది. ఇంటి గోడలు నిద్రిస్తున్న శంకరమ్మపై పడడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. చుట్టుపక్కల వారు విషయాన్ని పోలీసులకు తెలియపరిచారు. టేక్మాల్ ఎస్సై రాజేష్, ఏఎస్ఐ దయానందులు తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తుల సాయంతో పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ మున్సిపాలిటీలోని 1వ వార్డులో ఎం.సంతోష్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మున్సిపల్ మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ శనివారం ఉదయం అందజేశారు. తూప్రాన్ మున్సిపాలిటీ చెందిన ఎం.సంతోష్ అనారోగ్యంతో హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స చేసుకొని సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోగా, మంజూరైనా రూ.1,10 లక్షల విలువ చేసే చెక్కును రవీందర్ గౌడ్ అందచేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉమా సత్యలింగం, నాయకులు భాస్కర్,ప్రభాకర్, రాజేష్,సాయి, చరణ్ పాల్గొన్నారు.

గణనాధునికి 111 కిలోల లడ్డు

నవతెలంగాణ-టేక్మాల్



వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం మండలంలోని గ్రామాలలో ప్రతి వినాయక మండపాల వద్ద గణనాథుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద సూరంపల్లి గ్రామాని కి చెందిన మైలారం భూరయ్య ఒక్క క్వింటాల్11 కిలోల లడ్డును నైవేద్యంగా సమర్పించారు. మరి ఈ లడ్డు వేలంపాట ఎంత ఉంటుందో చూడాల్సి ఉంది.

పోచమ్మ గుడికి హారతి డోలు బహుకరణ

నవ తెలంగాణ-నిజాంపేట్



మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో మాల కుల సంఘం ఆధ్వర్యంలో గుడిలో ఆదివారం గ్రామానికి చెందిన పాగాల ఎల్లం యాదవ్ హారతి డోల్‌ను బహుకరించారు. అనంత రం మాల కుల సంఘం ఆధ్వర్యంలో సమావేశమై కుల పెద్దమనిషిగా మన్నె రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హారతి డోలు దాత ఎల్లం యాదవ్‌ను నూతన ఎన్నుకున్న అధ్యక్షులను కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాల కుల సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

కొలువుదిరిన ఏకదంతుడు



నవతెలంగాణ-మెదక్ రూరల్

మెదక్ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలు మక్త భూపతిపూర్, తిమ్మ నగర్, గుట్ట కిందిపల్లి, వెంకటాపూర్, కొంటూర్, పేరూరు, చిట్యాల, మంభోజీ పల్లి మొదలగు వివిధ గ్రామాల్ల చౌరస్తాలాలో వివిధ కుల, మతాలకు అతీతంగా చిన్నారులు, పెద్దలు ఏకమై ఏకదంతున్ని 21 రకాల పూలతో, లడ్డు మిఠాయిలతో ధూప దీప నైవేద్యాలతో అలంకరించి పూజలందుకొని ఏకదంతుడు కొలువుదీరినాడు.

ముదిరాజ్ సంఘం వద్ద వినాయకుడిని ప్రతిష్ట

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



ప్రతి ఏటా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ప్రజ్ఞాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రొట్టెల శ్రీనివాస్ అన్నారు. శనివారం వినాయక చవితి సందర్భంగా సంగం ఆధ్వర్యంలో గణపతి ప్రతిష్ట చేశారు. అనంతరం రొట్టెల శ్రీనివాస్-భాగ్యమ్మ దంపతులు చేసి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు ఎలాంటి అనారోగ్యాల బారిన పడకుండా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో తులతూగాలన్నారు. వారి పశువుల పంట మంచిగా ఇంటికి చేరే విధంగా ఆ విఘ్నేశ్వరుని చూపు ప్రజల పై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు కదుల్ల దేవేందర్, మత్స పారిశ్రామిక జిల్లా డైరెక్టర్ ఏల్ల మల్లేశం, కోశాధికారి శ్రీరాం కృష్ణ, కార్యదర్శి,తదితరులు పూజలో పాల్గొన్నారు.

భక్తి పారవశ్యంలో భక్త గణం

నవతెలంగాణ-నార్సింగి



అమ్మ చేతిలో పసుపు ముద్దగా అవతరించి, గణపతిగా అనాదిగా తొలి పూజలను అందుకుంటున్న వినాయ కుడి ఉత్సవాలు రానే వచ్చాయి. ప్రతిఏడాది భాద్రపద మాసంలో వినాయక చవితి జరుపుకోవడం ఆనవాయితీ. ప్రతి ఏటా వినాయక చవితిని 3 నుంచి 11 రోజుల వరకు జరుపుకుంటారు. భారతీయుల పూజా మందిరాలలో మాత్రమే జరిగే గణేష్ పూజకు సామూహిక, సామాజిక, సార్వజనిక ప్రాధాన్యత కలిపించిన వ్యక్తి స్వాతంత్ర సమర యోధుడు బాల గంగాధర్ తిలక్ (లోకమాన్య తిలక్). 1892లో ప్రజా వ్యతిరేక అసెంబ్లీ చట్టం ద్వారా హిందూ సమావేశాలపై బ్రిటిష్ ప్రభుత్వం నిషేధాన్ని విధించింది. భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు లోకమాన్య తిలక్, బ్రిటీష్ వారిపై భారత స్వాతంత్ర్యోద్యమానికి మద్దతుగా ప్రజలలో జాతీయ స్ఫూర్తి రగిలించే ఏ చిన్న అవకాశాన్ని వదిలిపెట్టలేదు. దేశవ్యాప్తంగా అందరినీ ఒక్కటి చేసే సంకల్పంతో 1894 లో గణపతి ఉత్సవాలు, శివాజీ ఉత్సవాలు మొదటిసారిగా ప్రారంభించాడు. అప్పటి నుంచి ఊరికి ఒక వినాయక ప్రతిమను పెట్టి అందరూ కలిసి సామూహికంగా పూజిస్తూ జనులను ఏక తాటిపై తీసుకు రాగలిగాడు. అలా మొదలయిన సామూహిక వినాయక చవితి ఉత్సవాలు నేడు వాడ వాడలా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. నార్సింగి మండల వ్యాప్తంగా ప్రతి ఏడాది లాగే ఈ ఏడు కూడా గణేష్ చతుర్తిని భక్తి శ్రద్ధలతో, ధూమ్ ధాంగా నిర్వహిస్తున్నారు. మండల వ్యాప్తంగా మొత్తం 70 వినాయక మండపాలకు దరఖాస్తులు రాగా అనుమతులు మంజూరు చేసినట్లు స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ తెలిపారు. వేడుకలను భక్తి శ్రద్ధలతో, శాంతియుతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని ఎస్ఐ యువతకు సూచించారు.

కొత్త రేషన్ కార్డులకు ఎన్నికల గండం

- త్వరలోనే జారీ చర్యలంటున్న అధికారులు
- పంచాయతీ ఎన్నికలు నోటిఫికేషన్ వేలువడితే ప్రక్రియ జాప్యమేనా?

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

కొత్త రేషన్ కార్డుల జారీకి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రఆహార పౌరసరఫరల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కొత్త రేషన్ కార్డుల జారీ ఉంటుందని ప్రకటించిన వెంటనే కేబినెట్ కూడా ఆమోదంతో పాటు కార్డుల జారీ విధానాల కోసం ప్రభుత్వం ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. దీంతో తెలంగాణలో రేషన్ కార్డు జారీ కోసం దరఖాస్తు చేసుకున్న వారితోపాటు కొత్తగా దరఖాస్తు చేసుకున్న, చేసుకోవాలనే వారిలో ఆశలు చిగురించాయి. కానీ పంచాయతీ ఎన్నికలు వారిలో గుబులు పుట్టిస్తున్నాయి. అక్టోబర్, నవంబర్‌లో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ అనే సంకేతాలు ఉండగా అదే జరిగితే ఎన్నికల ప్రక్రియలో ప్రభుత్వ యంత్రాంగం తనమునకలై కార్డుల జాబితా జాప్యం జరుగుతుందేమోననే సందేహాలు నెలకొన్నాయి. కానీ ప్రభుత్వం ఆ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటుందని లబ్దిదారులు ఆశిస్తున్నారు.

సబ్ కమిటీ ఏర్పాటు

కొత్త రేషన్ కార్డుల జారీ కోసం రాష్ట్ర ప్రభుత్వం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చైర్మన్‌గా దామోదర్ రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభ్యులుగా మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఉప సంఘం పేదలకు రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధివిధానాలు నిర్దేశించనుంది. ఆపై ముఖ్యమంత్రికి నివేదించిన అనంతరం రేషన్ కార్డుల ప్రక్రియ ఆరంభం కానున్నదని పౌరసరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు. సబ్ కమిటీ కార్డుల జారీ మార్గదర్శకాలను రూపొందించిన తర్వాత ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలను వెల్లడి చేస్తుందని ఆ తర్వాత కార్డుల జారీ ప్రక్రియ జిల్లాల్లో, మండల కేంద్రాల్లో ఆరంభమవుతుందని అంటున్నారు.



తొమ్మిదేళ్లుగా నమోదుతోనే సరి

బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కొత్త రేషన్ కార్డుల జారీకి దరఖాస్తులు స్వీకరించారు. కొత్త కార్డులతో పాటు అదనంగా కుటుంబ సభ్యుల పేర్లు నమోదు దరఖాస్తులను చేపట్టారు. కానీ ఒక్క కార్డు జారీ కాలేదు. ఇలా తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు జారీ చేయకుండానే కాలం ముగిసింది. 2022 డిసెంబర్ నెలలో కొంతమందికి కొత్త కార్డులు జారీ చేశారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే రేషన్ కార్డుల జారీకి సిద్ధమని ప్రకటించింది. ఇటీవల సబ్ కమిటీ ఏర్పడడంతో త్వరలో కార్డులు వస్తాయని దరఖాస్తుదారులు ఆశ పడుతున్నారు.

పజాపాలనలో 1691 దరఖాస్తులు

పెద్ద శంకరంపేట మండలంలో 27 గ్రామ పంచాయతీలలో 26 రేషన్ షాపులు ఉన్నాయి.10100 ఆహార భద్రత కార్డులు 120 అన్నపూర్ణ కార్డులు 749 అంత్యోదయ కార్డులు ఉన్నాయి ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల కోసం1691 మంది లబ్దిదారులు దరఖాస్తులు చేసుకున్నారు. ఈ దరఖాస్తులు గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలోనే కొత్త రేషన్ కార్డులు, కుటుంబంలో సభ్యుల చేర్పుల కోసం దరఖాస్తు చేసుకున్నారు.

పంచాయతీ ఎన్నికల భయం.

కొత్త కార్డుల జారిపై ఒక ఆనందం, ఆ వెంటేనే పంచాయతీ ఎన్నికల భయం దరఖాస్తుదారులను వెంటాడుతుంది. రేపో మాపో పంచాయతీ ఎన్నికల సంకేతాలు నోటిఫికేషన్ విడుదల అంశం దరఖాస్తు దారుల్లో సందేహాన్ని కలిగిస్తుంది. ఇదే జరిగితే రేషన్ కార్డుల జారికి అవరోధం తప్పని పరిస్థితి, పంచాయతీ ఎన్నికలు ఆపై మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహిస్తే కోడ్ ముగిసిన తర్వాత సమయం ఇదంతా జరిగే వరకు మరో మూడు నుంచి నాలుగు నెలలు పడుతుంది. మళ్లీ 2025 కొత్త సంవత్సరంలోనే కొత్త కార్డులు వస్తాయనే అభిప్రాయం లబ్దిదారులో నెలకొంది. అప్పటివరకు వేచి చూడక తప్పదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పార్టీ విస్తరణ

- టీపీసీసీ కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఘనవిజయం అందించి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి తోడ్పాటు అందించిన ప్రజానీకం రానున్న స్థానిక ఎన్నికలలో కూడా విజయం వైపు తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అభివృద్ధి చెందాలని పిసిసి కార్యదర్శి నరసాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధి శెట్టిపల్లి కలాం, బండపోసంపల్లి, రామాయపల్లి, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఆంజనేయులు గౌడ్ రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డిలతో కలిసి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. బండ పోసాని పల్లి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నిండిన మత్తడిని సందర్శించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడారు. ఇంద్రమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 నెలలోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రారంభించుకున్నామన్నారు. గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం మెదక్ జిల్లాను దోచుకొని సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్, నియోజకవర్గాలకు మాత్రమే నిధులు తరలించారని బి ఆర్ ఎస్ నాయకులపై మండిపడ్డారు. పదవుల కోసం పార్టీ మారిన బి ఆర్ఎస్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీని చిన్నచూపు చూడడం సరికాదన్నారు. ఎటువంటి పదవులను ఆశించకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిజమైన కాంగ్రెస్ వాదులు నేటికీ కాంగ్రెస్ జెండాను మోస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మహిళా అధ్యక్షురాలు శ్వేత రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేష్ మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, హనుమేష్ వెంకట్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలకు పేదలు బలి కావద్దు

- భానాస జాతీయ అధ్యక్షులు జీడి సారయ్య



నవతెలంగాణ-టేక్మాల్

చేతబడి బాణమతి తదితర మూఢనమ్మకాల పేరుతో విలువైన ప్రాణాలను బలి చేయొద్దని భారత నాస్తిక సమాజం జాతీయ అధ్యక్షులు జీడి సారయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మానవ హక్కుల వేదిక, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్, దళిత బహుజన ఫ్రంట్, భారత నాస్తిక సమాజం ఆధ్వర్యంలో గొల్లగూడెం లో మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జీడి సారయ్య మాట్లాడుతూ ఇటీవల మెదక్ పట్టణానికి చెందిన రాములును మూఢనమ్మకాలు భానుమతి చేతబడి అనుమానంతో మరణించిన సంఘటనపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వివరాలను తెలుసుకోవడానికి వచ్చామన్నారు. మృతుడి బంధువు గంగమ్మ, గ్రామస్తులను, పోలీసులను కలిసి సంఘటన వివరాలను తెలుసుకున్నామని తెలిపారు. ఆధునిక కాలంలో శాస్త్ర సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరణంలో చేతబడి తదితర నమ్మకాలను నమ్మవద్దని ప్రజలకు వివరించారు. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మూఢ నమ్మకాల నిర్మూలన చట్టం తీసుకురావాలని కోరారు. మూఢ నమ్మకాలకు బలవుతున్న బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని కోరారు. మూఢనమ్మకాలను నిర్మూలించాల్సిన పాలకులు బాధ్యతరహితంగా వ్యవహరించడం వల్లనే ప్రజలలో మూఢ నమ్మకాలు పెరిగిపోతున్నాయన్నారు. ఇటువంటి సంఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. మూఢనమ్మకాలపై ప్రజలలో అవగాహన కల్పించెందుకు సాంస్కృతిక సారధి కళకారుల ద్వారా కళజాతాలు నిర్వహించాలన్నారు. మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి హైమద్, రాష్ట్ర నాయకులు రోహిత్,సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ స్పార్టకస్ మెదక్ జిల్లా కార్యదర్శి దయాసాగర్ పాల్గొన్నారు

బాధితురాలి ఇంటి నిర్మాణానికి గ్రామస్థుల చేయూత

నవతెలంగాణ-నార్సింగి



ఇటీవల భారీగా కురిసిన వర్షాలకు మండలంలో పలు గ్రామాలలో నివాస గృహాలు కూలాయి. మండల పరిధి గ్రామమైన శేరిపల్లికు చెందిన అయ్యవారి భాగ్య ఇల్లు వర్షాలకు పూర్తిగా కూలిపోయింది. గ్రామస్తులు, నాయకులు భాగ్య కుటుంబాన్ని స్థానిక పాఠశాలలకు తరలించి ఆశ్రయం కల్పించారు. దాతలు, గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు భాగ్య కుటుంబ పరిస్థితి పట్ల దయాగుణం ప్రదర్శిస్తూ అందరి సహకారంతో భాగ్యకు నూతన ఇల్లు నిర్మించాలని నిర్ణయించారు. ఆదివారం భాగ్య ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మి నరసింహులు, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, మాజీ వార్డు సభ్యుడు నరసింహులు, గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్ళ చిన్న కృష్ణ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంచనూరి రాజేష్, మల్లేశం, ఇండ్ల వెంకటేశం, రామస్వామి, కందరి చిన్నబాబు, బాలకృష్ణ గౌడ్, శ్రీనివాస్, దొంతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ ఎంపికపై హర్షం

నవతెలంగాణ-తూప్రాన్



రాష్ట్ర నూతన పీసీసీ అధ్యక్షులుగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ ని పోతాన్ పల్లి మాజీ సర్పంచ్ గోకని జగన్ గౌడ్ శనివారం ఉదయం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ ని ఎంపిక చేసిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ, యువ బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గౌడ,బీసీ సామాజిక వర్గానికి న్యాయం చేసిందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు రిజర్వేషన్లు కల్పించి రాజకీయంగా ఎదగడానికి దోహదపడాలన్నారు. పీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ ఎంపికపై గౌడ సామాజిక వర్గం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడి ఎన్నికపై హర్షం



గౌడ బీసీ సామాజిక వర్గానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను తెలంగాణ పిసిసి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం పట్ల మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడ్డ భాగ్యరాజ్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా , వివాదరహితుడుగా పేరున్న మహేష్ కుమార్ గౌడ్ నియామకం హర్షనీయమన్నారు.

పోచారం ప్రాజెక్టుకు, పోచారం అభయారణ్యం పర్యాటకుల సందడి

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



మెదక్-కామారెడ్డి సరిహద్దు గ్రామమైన పోచమ్మ రాల్ గ్రామ సమీపంలో పోచారం ప్రాజెక్టు నిండుకుండలా ఉండడంతో ఆదివారం పర్యాటకుల సందడి వాతావరణం నెలకొంది.భారీ వర్షాలకు పోచారం ప్రాజెక్టుకు కామారెడ్డి జిల్లాలోని గాంధారి, లింగంపేట్ మండలంలోని ప్రవహించే పాములవాగు రాజీపేట్ గంగమ్మ వాగు నుండి పోటెత్తిన వరద రావడంతో పోచారం ప్రాజెక్టు పొంగిపొర్లుతుంది. హైదరాబాద్ జంట నగరాల నుంచి వివిధ జిల్లా నుంచి భారీ సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు రెండు జిల్లాల నుంచి వచ్చే వాగుల ద్వారా భారీ వరద నీరు రావడంతో పోచారం ప్రాజెక్టు 24 ఫీట్లు సామర్థ్యంతో నిండి ఉండడంతో ప్రాజెక్టు వద్ద భారీ సంఖ్యలో పర్యాటకులు సందర్శిస్తున్నారు. పోచారం అభయ అరణ్యంలో పర్యాటకులు భారీ సంఖ్యలో రావడంతో చుట్టుపక్కల పర్యాటకులతో సందడి వాతావరణం నెలకొంది

చెరువులో పడి యువకుడి మృతి

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో శనివారం గ్రామానికి చెందిన రెడ్డి ఎల్లయ్య, అతని కొడుకు అగు రెడ్డి కరుణాకర్‌తో కలిసి గ్రామ శివారులోని తమ వరి పంటకు యూరియాను చల్లడానికి వారి వ్యవసాయ భూమికి వెళ్లారు. పంటకు యూరియా చల్లిన తరువాత సాయంత్రం 4 గంటల సమయంలో అతని కుమారుడు కర్ణాకర్ చేతులు, కాళ్ల కడుక్కోవడానికి బ్రహ్మన చెరువుకు వెళ్లి చాలా సేపటికి తిరిగి రాలేదు. వెంటనే ఎల్లయ్యకు అనుమానం వచ్చి బ్రాహ్మణ చెర్వు దగ్గరకు వెళ్లి చూడగా అక్కడ తన కొడుకు చెప్పులు , బట్టలు కనపడ్డాయి. దీంతో అనుమానం వచ్చి ఇరుగుపొరుగు వారికి ఫోన్ చేసి చెరువులో వెతకగా అతని కొడుకు చెరువులో పడి చనిపోయి కనిపించాడు. తన కొడుకు చేతులు, కాళు కడుక్కుంటుండగా ప్రమాదవశాత్తూ కాలు జారి చెరువులో పడి నీటిలో మునిగిపోయి ఊపిరాడక చనిపోయాడని, తన కుమారుడి మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని మృతుని తండ్రి అగు రెడ్డి ఎల్లయ్య పిర్యాదు ఇవ్వగా, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు .

ఘనంగా వినాయక చవితి














నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా వినాయక విగ్రహ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అతిపెద్ద వినాయక విగ్రహాన్ని పెట్టడం జరిగిందన్నారు. దాదాపు రూ.1,50లక్షలతో విగ్రహాన్ని నెలకొల్పి 1,50,000తో మహారాష్ట్రలోని నాందేడ్ వారి బ్యాండ్తో భారీ ఊరేగింపుగా తీసి నిమజ్జనం చేస్తామన్నారు. క్రేన్లతోనే పెట్టడం జరిగిందని క్రేన్లతోనే నిమజ్జనం కూడా చేయడం జరుగుతుందన్నారు. మండలంలో ఎక్కడా లేనివిధంగా మండల కేంద్రంలో వినాయక విగ్రహాన్ని పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, మావురం రాజు, మావురం వినయ్, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, నాయిని లక్ష్మణ్, మావురం రిచ్, జీపి స్వామి, శెనగపల్లి తిరుపతి, బజారు ప్రశాంత్ గౌడ్, పప్పుల సిద్ధ రాంరెడ్డి, పన్యాల వెంకటరెడ్డి, బజార్ వినయ్, శ్రావణ్ రెడ్డి, నవీన్ రెడ్డి, నవీన్ గౌడ్, బట్ట మహేష్, జీడి కొండల్ గౌడ్, మహమ్మద్ సిద్దిక్, మాసుల తిరుమలి, బండారి ప్రశాంత్, సాకలి బాబు, రెడ్డి రాకేష్ , బజారు రంజిత్ గౌడ్ , పంపరి నగేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేటతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శనివారం వినాయక చవితి పండుగను ప్రజలు ఘనంగా నిర్వమించుకున్నారు. ఆయా దేవాలయాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో పలు కాలనీలలో అత్యంత సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలతో వివిధ రకాల పూలతో సుందరంగా వినాయక మండపాలను అలంకరించి వినాయకుడిని ప్రతిష్టించి ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు చేస్తున్నారు. గృహాలలో కూడా వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపల్ పరిధిలో నర్సాపూర్ రోడ్డులో జై హనుమాన్ రియల్ ఎస్టేట్ ఆఫీస్ లో 2 వ రోజు సాయంత్రం బీజేపీ రాష్ట్ర నాయకులు కైలాస రామచంద్రం ఆధ్వర్యంలో గణపతి పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం రియల్ ఎస్టేట్ వ్యాపారులు కండువాతో ముఖ్య అతిథిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఆర్ఎంపి పి.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అప్సర్, రమేష్, గరిగే నర్సింగ రావు, యాదగిరి, కుమార్, పన్నీరు రాము, రవి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

వినాయక చవితి పండుగ సందర్భంగా పట్టణంలో అనేక కూడళ్లలో, కాలనీలలో గణేష్ మండపాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. భారీ గణనాథుల నుంచి చిన్న మట్టి గణపతి వరకు నిర్వాహకులు ఏర్పాటుచేసి, ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. విద్యుత్ దీపాలంకరణలో మండపాలు దగదగా మెరుస్తున్నాయి. శనివారం పండగ రోజున అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథునికి ప్రీతి కరమైన ఉండ్రాళ్ళను భక్తులు చేసే సమర్పించారు. దాండియా ఆటలు, టపాసుల మోతతో ఆనందోత్సవాల మధ్య గణపతి పండుగను ప్రజలు నిర్వహించుకున్నారు.

నవతెలంగాణ-మర్కుక్

మండలంలో అన్ని గ్రామాలలో వినాయక చవితి పండుగ సందర్భంగా శనివారం మండపాలను ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు.

నవతెలంగాణ-మద్దూరు

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మద్దూరు, దూల్మిట్ట, మండలంలోని అన్ని గ్రామాలలో గణనాథుడు వాడవాడల కొలువుదీరాడు. ఈ సందర్భంగా నిర్వాహకులు మండపాలను అత్యంత సుందరంగా ఏర్పాటు చేసి. గణేశునికి అర్చకులు ఆంజనేయ శర్మ, నవీన్ శర్మ, రాజేష్ శర్మ, పానుగంటి తిరుపతయ్య, ల వేద మంత్రోచ్చారణలతో గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మిక తెలుగు దినపత్రిక
సిద్దిపేట
4
సోమవారం | 09 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

శైలగిరి హాస్పిటల్‌లో న్యూరో వైద్య సేవలు

- జగదేవపూర్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- డైరెక్టర్ యాదగిరి



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రములో గల శైలాగిరి దవాఖాన నందు ప్రతి శనివారం జీమీ కేర్ పాలోమీ హాస్పిటల్ వారి సౌజన్యంతో డాక్టర్ రమేష్ ఎంబీబీఎస్, ఎమ్‌డిడిఎఫ్ న్యూరో ఫిజీషియన్‌తో సేవలు అందచేశారు.ఈ సందర్భంగా డైరెక్టర్ యాదగిరి మాట్లాడుతూ మంచి న్యూరో వైద్య నిపుణులు రమేష్ సేవలు జగదేవపూర్ పరిసర ప్రాంతాల్లో గల ప్రజలు వినియోగించుకోవాలి అన్నారు. జగదేవపూర్ ప్రజలకు శైలాగిరి హస్పటిల్ మంచి మెరుగైన వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చింది అన్నారు. నరాల సమస్య ఉన్న వారు ప్రతి శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల వరకు వచ్చి న్యూరో సమస్యలు ఉన్న వారు చికిత్స చేయించుకోవాలని తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రిలో లభించే వైద్యాన్ని డాక్టర్ రమేష్ సేవ చేయాలి. మెడ నొప్పి, నరాల బలహీనత, పక్షవాతం, పిట్స్, మెదడు జ్వరం, కంటి నరాలకు చికిత్స అందిస్తునాట్లు తెలిపారు. జగదేవపూర్ ప్రాంత ప్రజలకు మంచి వైద్యాన్ని అందించడంలో శైలాగిరి హాస్పిటల్ ఎప్పుడు ముందు ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిమి కేర్ హాస్పిటల్ సిబ్బంది సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ ఎస్.అశోక్, మార్కెరింగ్ ఎగ్జిక్యూటివ్ బద్రి, శైలగిరి సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అడహక్ కమిటీ నియామకం

నవతెలంగాణ -నంగునూరు



నంగునూరు మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ సానాదుల బాల పోచయ్య ఆధ్వర్యంలో మండల అడహక్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా దాసరి రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ గా రాగుల కృష్ణ, కో కన్వీనర్‌లుగా నలుమూల నవీన్, సయ్యాది రమేష్, దండు రాజు, మన్నె బాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ అల్లిబిల్లి నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన ఐసెట్ ధ్రువపత్రాల పరిశీలన

నవతెలంగాణ-నంగునూరు



ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశం కోసం ఐసెట్ లో అర్హత సాధించి స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులకు రాజగోపాల్ పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ కొనసాగుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎ.గోవర్ధన్ తెలిపారు. వెరిఫికేషన్‌కు అన్ని సర్టిఫికేట్ లు ఒరిజినల్ చూపిస్తూ ఒక జిరాక్స్ సెట్ సమర్పించాలని అన్నారు. 9,10 తేదీల్లో కూడా కొనసాగుతుందన్నారు. ధృవపత్రాల పరిశీలనకు 311 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

మహబూబాబాద్ వరద బాధితులకు అండగా ఎమ్మెల్యే హరీశ్ రావు

నవతెలంగాణ - సిద్దిపేట



మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు నేతృత్వంలో మహబూబాబాద్ వరద బాధితులకు అండగ ఉండేందుకు సిద్దిపేట నుంచి నిత్యావసర సరకులు వాహనంలో పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్సు, పార్టీ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి, కౌన్సిలర్ అరవింద్ రెడ్డి, కుర్తివాడ లక్ష్మణ్, రఘురాములు తదితరులు పాల్గొన్నారు.

మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల సంబరాలు

నవతెలంగాణ-సిద్దిపేట



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ నియామకమైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో స్వీట్లు పంచుకొని, నాయకులు, కార్యకర్తలతో కలిసి బాణాసంచా కలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాల వారికి పెద్దపీట వేసిందని హర్షం వ్యక్తం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ విద్యార్థి దశలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, 1986లో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేశాడని అన్నారు. మహేష్ కుమార్ 2013 నుంచి 2014 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అత్తు ఇమామ్, ముద్దం లక్ష్మి, కాలీముద్దీన్, కౌన్సిలర్స్ సాకి ఆనంద్, బుచ్చి రెడ్డి, రియాజుద్దీన్, ఎల్లం యాదవ్, వివిధ మండల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్‌ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఆదేశాల మేరకు మద్దూరు మండల అధ్యక్షుడు మేక మల్లేశం, ఆధ్వర్యంలో మండల కేంద్రంలో టపాకాయలు పేల్చి హర్షం వ్యక్తం చేశారు. చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డి, హాజరై మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని తెలిపారు.పీసీసీ అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ నియామకం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ముస్త్యాల మనోహర్, మండల ప్రధాన కార్యదర్శి ఊట్ల శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి బూర్గు శంకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎఫ్ఎం షౌకత్ అలీ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గర్జించిన అక్షరం

నవతెలంగాణ-చేర్యాల

కవితక్షరినీ శాసించి నాడు
కవుల లోకాన భాసించినాడు
అభ్యుదయన విహరించి నాడు
అవినీతిని ఎపుడూ నినదించినాడు
అంగ్లంను సకిలించు ఆంధ్రోళ్ళనందరిని
ఆమరణమేశరణమ్మని శాసించే కొందరిని
పరాయి మోసం పాము లాంటిదని
మనోడి మోసమే మరణ శయ్య యని
గళం ఎత్తి చాటారు లోకమంతా
కలమేత్తి రాసారు గోశ నంతా
మాండలికాల తోనే మన ఉనికి నిలుపంగా
మన తెలుగు తొని బతుకంతా వెలుగంగా
ప్రజా గొడవయే తన స్వంత గొడవంటూ
నా గొడవతొనే మోగించే నగారా
నిస్వార్ధానికి నిలువెత్తు రూపు కాలన్న
నిజాము బూజునే దులుపంగా కాలి కన్న
అన్ని మాటలేపుడు తూటాల రూపం
అన్న మాటలేపుడూ బతుకున దీపం
ఆలోచనా సంద్రమే మన కాళోజీ
అక్షరాల సంగ్రామ మే మన కాళోజీ



మంగళగిరి రామచంద్ర మూర్తి
కవి,రచయిత, బాల సాహితీ వేత్త,ప్రభుత్వ ఉపాధ్యాయుడు
చేర్యాల

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మద్దూరు



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నూతన పీసీసి అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ మాజీ జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల మాజీ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్‌లు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట యూత్ కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, మాజీ సర్పంచులు కూకట్ల బాలరాజు యాదవ్, బొమ్మగాని శివయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు,తదితరులు ఉన్నారు.

జర్నలిస్టులకు సన్మానం

నవ తెలంగాణ-సిద్దిపేట



అంతర్జాతీయ జర్నలిస్టుల దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జర్నలిస్టులను దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం జిల్లా అధ్యక్షుడు కెమ్మసారం అశోక్ ఘనంగా సన్మానించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కోమటి చెరువు మినీ ట్యాంక్ బండ్ పై ఆయన పట్టణంలోని పలువురు జర్నలిస్టులను శాలువాలతో సన్మానించి, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ ఏది జరిగిన పూర్తి సమాచారాన్ని వెలుగులోకి తెచ్చేది జర్నలిస్టులేనని, రాత్రనకా, పగలనకా 24 గంటలు ప్రజలహితమే లక్ష్యంగా పనిచేస్తారని అన్నారు. అలాంటివారికి ఏడాదిలో ఒక్కసారైనా గుర్తింపునిచ్చి గౌరవించాలని ఉద్దేశంతో సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి పండగ

నవతెలంగాణ-సిద్దిపేట

వినాయక చవితి పండుగ సందర్భంగా పట్టణంలో అనేక కూడళ్లలో, కాలనీలలో గణేష్ మండపాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. భారీ గణనాథుల నుంచి చిన్న మట్టి గణపతి వరకు నిర్వాహకులు ఏర్పాటుచేసి, ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. విద్యుత్ దీపాలంకరణలో మండపాలు దగదగా మెరుస్తున్నాయి. శనివారం పండగ రోజున అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథునికి ప్రీతి కరమైన ఉండ్రాళ్ళను భక్తులు చేసే సమర్పించారు. దాండియా ఆటలు, టపాసుల మోతతో ఆనందోత్సవాల మధ్య గణపతి పండుగను ప్రజలు నిర్వహించుకున్నారు.

అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయాలి

- సీపీఐ(ఎం) కొండపాక మండల కమిటీ పిలుపు



నవతెలంగాణ-కొండపాక

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు సాగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన వారి అమరత్వాన్ని స్మరిస్తూ ఆ పోరాట వారసత్వాన్ని ఉనికి పుచ్చుకున్న సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగ సెప్టెంబర్ 10 నుంచి17వరకు జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సంస్మరణ సభలను జయప్రదం చేయాలని వెలికట్ట ఎక్స్ రోడ్డు వద్ద కరపత్రం విడుదల చేసి పంపిణీ చేశారు.ఈ సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూ నైజాం రజాకార్లు, దొరలు, భూస్వాములు, జాకీర్ దార్లకు వ్యతిరేకంగా రైతాంగ పోరాటం జరిగిందన్నారు. దేశమంతా రైతాంగం,పేదలు అనగారిన వర్గాల ప్రజలు వారి వారి ప్రాంతాల్లో పోరాటాలు గావించి విజయం సాధించారని ప్రజల్ని విముక్తి చేశారని అన్నారు. విస్నూర్ దేశ్ ముఖ్ ల, భూస్వాములకు వ్యతిరేకంగా దొడ్డి కొమురయ్య చిట్యాల (చాకలి) ఐలమ్మ పోరాటం మనకుస్ఫూర్తి అన్నారు. గ్రామాల్లో వెట్టి చాకిరికి భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా భాంచన్ దొర నీకాల్మోక్తా అనే రోజులు పోవాలని దున్నేవాడికే భూమి కావాలని సాగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల ఆధ్వర్యాన సాగిందన్నారు.మహిళలు అత్యాచారానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకమంది చిత్రహింసల గురయ్యారని అన్నారు. రైతాంగ సాయుధ పోరాటం వెట్టి చాకిరిజాకీర్ దార్లు, జమీందార్లు, భూస్వాముల దోపిడీ దౌర్జన్యాల నుంచి ప్రజలను విముక్తి చేసిందన్నారు. తెలంగాణ పల్లెలను దొరలు భూస్వాములు నిజాం రజాకార్ల నుంచి విముక్తి కల్పించి పది లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన ఘన చరిత్ర త్యాగాల చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ఎర్ర జెండాదని అన్నారు . ఈ పోరాటాలు కుల, మత, ప్రాంతాలకతీతంగా ప్రజలందరినీ ఐక్యం చేసిందన్నారు. అనేక పోరాటాలు చేసి సాధించిన విజయాలు ఎర్రజెండావే అని కొనియాడారు.ఇలాంటి పోరాటాలతో ఏమాత్రం సంబంధంలేని మతోన్మాద శక్తులు నేడు ఈ పోరాటాన్ని హిందూ, ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించి ప్రజల మధ్య విభజనలు తీసుకువచ్చి రాజకీయంగా పబ్బం గడపాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారికి తగిన బుద్ధి చెప్పే విధంగా ప్రజలు పోరాటం సాగించాలని నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుంచి నేటి వరకు అమరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్మిస్తూ నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పటిమను పునికి పుచ్చుకున్న సీపీఐ(ఎం) పార్టీ సెప్టెంబర్ 10వ తేదీ చిట్యాల (చాకలి) ఐలమ్మ వర్ధంతి నుంచి సెప్టెంబర్ 17వ తేదీ వరకు సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించడం జరుగుతుందని ఈ సభలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ మూడోజు కనకాచారి, తాటోజు రవీంద్ర చారి, కొమురవెళ్ళి కనకయ్య తదితరులు పాల్గొన్నారు

వినాయక నవరాత్రి ఉత్సవాలకు డీజేల అనుమతి లేదు

- రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి.

నవతెలంగాణ-రాయపోల్

గణేష్ నవరాత్రులకు డీజేలకు అనుమతి లేదని ఎవరైనా నిబంధన అతిక్రమిస్తే చట్టరిత్య చర్యలు తీసుకోబడతాయని రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి అన్నారు. ఆదివారం రాయపోల్ మండల పరిధిలోని డీజే యజమానులతో పోలీస్ స్టేషన్ లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశానుసారం డీజేలకు ఎలాంటి అనుమతి లేదని, గణేష్ నవరాత్రులలో మండపాల వద్ద డీజేలు పెట్టవద్దని సూచించారు. అలాగే వినాయక నిమజ్జనం కార్యక్రమంలో కూడా డిజేలు పెట్టవద్దని తెలిపారు. దానితోపాటు శబ్ద కాలుష్యం పెరిగే అవకాశం ఉన్నందున డీజేలు ఉపయోగించవద్దన్నారు. దాని స్థానంలో సాధారణ శబ్దం వచ్చే రెండు బాక్సులను ఉపయోగించాలని సూచించారు. పోలీసుల సలహాలు సూచనలు పాటించి డీజే యజమానులు సహకరించాలని తెలిపారు. ఎవరైనా డీజేలు పెడితే చట్ట ప్రకారం కేసు నమోదు చేసి సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మండలంలోని డీజే యజమానులు తదితరులు పాల్గొన్నారు.



ఫర్టిలైజర్ షాపుల్లో నకిలీ విత్తనాలు

- తనిఖీలు చేయడంలో అధికారులు విఫలం

నవతెలంగాణ-మద్దూరు

రైతులు విత్తనాలు వేసుకునే ముందు అధికారులు ఆదరబాదరగా ఫర్టిలైజర్ షాపులను, ఆగ్రోస్‌లను, తూతూ మంత్రంగా నామికే వస్తే వచ్చి పరిశీలించి వెళ్తారు. రైతులు విత్తనాలు వేసుకున్న తర్వాత పంట పొలాలను ఫర్టిలైజర్ షాపులను, ఆగ్రోస్‌లను అధికారులు పరిశీలించిన దాఖలాలు ఎక్కడా లేవు. అధికారులు పరిశీలించ కపోవడంతో ఇదే అదునుగా భావించిన ఫర్టిలైజర్, ఆగ్రోస్‌ల యజమానులు నకిలీ విత్తనాలు ఏదేచ్ఛగా అమ్ముకుంటూ మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం చేసుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మద్దూరు, దూల్మిట్ట, మండలాల్లో ఫర్టిలైజర్, ఆగ్రోస్ షాపులను వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు ఎప్పుడు పరిశీలిం చిన దాఖలాలు లేవు. వ్యవసాయ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో పడి షాపులను తనిఖీలు చేయడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామానికి చెందిన కొమ్మరాజుల రమేష్ తనకున్న 3 ఎకరాల భూమిలో మొక్కజొన్న సాగు చేశారు. రైతు అడిగిన విత్తనాలు ఇవ్వకుండా ఫర్టిలైజర్ యజమాని వేరే విత్తనాలు ఇవ్వడంతో ఎకరాకు 40 క్వింటాళ్ల పంట పండే పంట ఎకరాకు పంట చూస్తే 15 క్వింటాళ్లు వచ్చే విధంగా ఉందని, దీంతో షాప్ యజమాని నిలదీయడంతో అతను నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో ఈ విషయం వ్యవసాయ శాఖ అధికారులకు తీసుకువెళ్లిన కూడా వారు పట్టించుకోకపోవడంతో తనకు ఫర్టిలైజర్ యజమాని నకిలీ విత్తనాలు ఇవ్వడంతో తనకు నష్టం జరిగిందని ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన కూడా గత నాలుగు రోజుల క్రితం వెలుగులోకి వచ్చింది. ఇంత జరుగుతున్న వ్యవసాయ శాఖ అధికారులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తూ రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న ఫర్టిలైజర్స్ షాపులపై చర్యలు తీసుకోవడంలో అధికారు లు పూర్తిగా విఫలమయ్యారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి నకిలీ విత్తనాలపై చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న ఫర్టిలైజర్ల లైసెన్స్ రద్దు చేయాలి



రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న ఫర్టిలైజర్, ఆగ్రోస్‌ల లైసెన్స్ లను వెంటనే రద్దు చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విత్తనాలు వేసే సమయంలో ఫర్టిలైజర్ ఆగ్రోస్ షాపులను తూతూ మంత్రంగా తనిఖీలు చేసే వ్యవసాయ శాఖ, పోలీస్ అధికారులు, రైతులు విత్తనాలు వేశాక ఎందుకు పరిశీలించడం లేదని ఆయన ప్రశ్నించారు. అధికారులు మామూళ్ల మత్తులో పడి ఫర్టిలైజర్, ఆగ్రోస్, షాపులకు అండదండగా నిలుస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించే ఫర్టిలైజర్, ఆగ్రోస్, షాపులపై జిల్లా స్థాయి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

-సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి

తెలంగాణ యాసకు పట్టంగట్టిన వైతాళికుడు కాళోజీ

నవతెలంగాణ-సిద్దిపేట

- నేడు తెలంగాణ భాషా దినోత్సవం

ఏ భాషా సాహిత్యాలైనా ఆ ప్రాంత జీవన స్థితిగతులను, చారిత్రక ప్రాధాన్యతలను వ్యక్తపరిచే అమూల్య సాధనాలు ఆ క్రమంలో తెలుగు నేల ప్రాశస్త్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనత సాహిత్యానికే దక్కుతుంది. రచనకు ప్రాణాధారం భాష, భాషకు ప్రాణాధారం యాస, ఏ భాషా శైలి జన వ్యవహారానికి దగ్గరగా ఉంటే ఆ రచన దేదీప్యమానమవుతుంది. ప్రాంతీయ భాషకు పట్టం గట్టిన వైతాళికుడు కాళోజి. "అన్యభాషలునేర్చి, ఆంధ్రంబు రాదనుచు, సకిలించు ఆంధ్రుడా! చావవెందుకురా".. అని భాషాభిమానాన్ని చాటారు. తెలుగు భాషను ధ్యాసగా, తెలంగాణ యాసను శ్వాసగా బతికిన కవితా కిరణం కాళోజి. ప్రసా కోసం ఎందరో కవులు ప్రాకులాడితే కేవలం భాష కోసం పోరాడి తెలంగాణ ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారు. ఆయన ప్రజాకవిగా, రచయితగా, ఉద్యమ కారుడుగా, నిత్యచైతన్యశీలిగా, జీవితమే ఉద్యమంగా ఉద్యమమే ఊపిరిగా జీవించిన ఉద్యమశీలి. ఆయన వివక్ష ఎక్కడున్నా వ్యతిరేకించాడు. మంచి ఎక్కడున్నా స్వాగతించాడు. అన్యాయం, అణిచివేతలపై తిరుగబడ్డాడు. తెలంగాణ పక్షాన నిలిచి పీడిత ప్రజల గుండెల్లో కొలువైన కవి ఆయన మాటలలో,చేతల్లో, రాతల్లో, ఆలోచనల్లో, ఆవేదనలో, ఆహార్యంలో, తెలంగాణ స్వరూ స్వభావలను సంపూర్ణగా దర్శింపజేసిన ప్రజాకవి. ముఖ్యంగా ఆయన " బడి పలుకుల భాష కాదు, పలుకుబడుల భాష(యాస)" కావాలని కోరుకున్నా కవి. అందుకే ఆయన తెలంగాణ భాషా సాంస్కృతికి ప్రతీక. ఆయన చేసిన భాషా కృషిని తెలంగాణ ప్రభుత్వం గుర్తించి తెలంగాణ భాష, యాస పై కృషి చేసిన కవులకు కాళోజీ పేరు మీదిగా ప్రతి ఏడాది సెప్టెంబర్ 9న తెలంగాణ భాషా దినోత్సవం నిర్వహిస్తూ ఈ పురస్కారం ప్రధానం చేయడం జరుగుతుంది. ఈ ఏడాది కాళోజీ పురస్కారానికి నలిమెల భాస్కర్ ఎంపిక కావడం విశేషం.



బామండ్ల రాజు,
జూనియర్ లెక్చరర్,
గుర్రాలగొంది,
9966669313.

డ్రైనేజీ తీసి పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో 6వార్డు లో గత 20 రోజుల క్రితం తీసిన డ్రైనేజీ కుప్పలను తొలగించకపోవడం గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యమేనని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జి దేవులపల్లి రాజేందర్ అన్నారు. మాట్లాడుతూ ఐదారు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి ఈ కుప్పలతో దోమలు, ఈగలతో ప్రజలకు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, జ్వరం లాంటివి వచ్చి ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని తెలియజేశారు. తక్షణమే ఆ కుప్పలు తీయించి వేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పరిధిలో ఉన్నటువంటి చెత్తను తొలగించి గ్రామ ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని పేర్కొన్నారు. గ్రామంలో పిచ్చి మొక్కలు, గడ్డి బాగా పెరిగినందున దోమలు విపరీతంగా వస్తున్నాయని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే గడ్డి మందు పిచికారి చేయించాలని, పరిశుభ్రతను పాటించాలని గ్రామపంచాయతీ అధికారులకు తాము సూచించమని తెలియజేశారు. లేనియెడల ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నరసింహులు, మండల ప్రధాన కార్యదర్శి దేవులపల్లి బొక్కల రాజు, తదితరులు పాల్గొన్నారు.

పేదల సమస్యలను అధికారులు పట్టించుకోరా

నవతెలంగాణ-గజ్వేల్



తమ పంట పొలాల్లోకి వచ్చిన నీరు బయటకు వెళ్లడం లేదని గత సంవత్సరం కాలంగా రెవెన్యూ , ఇరిగేషన్, ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోవడంలేదని గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్ కు చెందిన పంబాల ప్రసాద్ ఆదివారం ఒక్క ప్రకటనలో తెలిపారు. ప్రజ్ఞాపూర్ ఊర చెరువు సమీపంలో పంట పొలాలు ఉన్నాయని ఆ పక్కకె పద్మశాలి భవనాన్ని నిర్మించడంతో నీరు బయటకు పోవడం లేదని ఆయన ఆవేదన చెందారు. సర్వే నంబర్ 437 పద్మశాలి భవనం గత ప్రభుత్వంలో అనుమతిస్తే నిర్మించినట్లు ఆయన తెలిపారు. పద్మశాలి భవనం నిర్మిస్తే తమ భూముల నుంచి వర్షం వస్తే నీరు పోదని రెవెన్యూ, ఇరిగేషన్ ఇతర శాఖ అధికారులకు చెప్పిన ప్రభుత్వ భూముల్లోనే అనుమతి ఇచ్చామని చెప్పుకొచ్చినట్లు ఆయన ఆవేదన చెందారు. సంవత్సరముగా అనేక ఇబ్బందులు గురవుతున్నట్టు ఆయన చెప్పారు. ఎకరం, రెండెకరాల్లో వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నామని ఆయన తెలిపారు. తాతల కాలం నుంచి సాగు చేస్తున్న భూములకు ఆనుకొని కట్టకింద తూమ్ చెరువు కాలువ ఉండేదని ఆయన పేర్కొన్నారు. ఆ పైగా పద్మశాలి భవనానికి ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన చెందారు.

12న మల్కాజిగిరిలో బీసీ కులాల ఐక్యవేదిక సభ

నవతెలంగాణ-గజ్వేల్



ఈనెల 12న మల్కాజ్గిరి జిల్లా కేంద్రంలో బీసీ కులాల ఐక్యవేదిక ప్రథమ వార్షికోత్సవ సభ నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక నాయకులు కామల్ల ఐలయ్య తెలిపారు. ఆదివారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంతోష్ మాత నగర్ వినాయక నగర్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. బీసీ కులాలందరూ తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. స్వాతంత్రం వచ్చి 78ఏడాది గడుస్తున్న బీసీలకు సరైన ప్రాధాన్యత లేదని ఆయన ఆవేదన చెందారు. చట్టసభల్లో తగిన ప్రాధాన్యతల ఇవ్వడం లేదని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అసెంబ్లీ సమావేశంలో 23 మంది ఎమ్మెల్యేలు ఉండగా ప్రస్తుతం 19 మందికి పడిపోయిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో 70శాతం బీసీలు ఉన్నారని అసెంబ్లీలో మాత్రం సంఖ్య పడిపోతుందని ఆయన తెలిపారు. ఐక్య కులాల వేదిక ద్వారా పోరాటం సాగించాలని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన ప్రాధాన్యత ఇచ్చేలా పోరాటం చేయాలని ఆయన చెప్పారు.

మట్టి గణపతులను పూజిద్దాం



నవతెలంగాణ-నంగునూరు

రసాయన రంగులను నిషేధిస్తూ, పర్యావరణాన్ని కాపాడే మట్టి గణపతులు పూజిద్దామని మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు పిలుపునిచ్చారు. నంగునూరు మండల కేంద్రంలో నల్లపోచమ్మ రోడ్డులో గల దేవి నవరాత్రోత్సవ మండపం సమీపంలో ఇందర్స్ మొబైల్స్ నిర్వాహకుడు సాదుల రాజు ఆధ్వర్యంలో వినాయకుడి మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. రాజగోపాల్ పేట ఎస్సై ఎం.డి. అసీఫ్, మాజీ సర్పంచ్ చౌడు చెర్ల మమత జయపాల్ రెడ్డి, సోసైటి చైర్మెన్ కోల రమేశ్ గౌడ్, నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మెన్ కోల మహేందర్ గౌడ్‌లు మాట్లాడారు. పోతన వినోద్ కుమార్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలి

- ప్రతిక్షణం కార్యకర్తలకు అందుబాటులో ఉంటా.
- గజ్వేల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలి.
- నేతలతో పీసీసీ అధ్యక్షుడు మహేష్



నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్రంలో గజ్వేల్ నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉండగా, కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవాలని పీసీసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనను గాంధీభవన్ లో కలసి సన్మానించిన సందర్భంగా మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడం లక్ష్యంగా తనతోపాటు ప్రతి ఒక్కరు శ్రమించాల్సిందేనని స్పష్టం చేశారు. ఇందుకోసం తాను ప్రతిక్షణం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని, అలాగే పార్టీ నిబంధనలకు విధేయుడై కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, గుర్తింపు దక్కుతుందని తెలిపారు. ఇందుకు క్రింది స్థాయి నుండి వచ్చిన తనను ఉదాహరణగా భావించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు లక్ష్యంగా ఇప్పటినుండే ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్లాలని, పార్టీని నమ్ముకొని కష్టపడుతున్న నేతలకు తప్పకుండా ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మెన్ నిమ్మ రంగారెడ్డి, ఆయా మండలాల బాధ్యులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

- గజ్వేల్ నేతలకు పీసీసీ చీఫ్ మహేష్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని నూతనంగా ఎన్నికైన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, పత్తి మల్లారెడ్డి, బాబా కలిసి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను ఘనంగా సన్మానం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను గెలవాలని పార్టీ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన చెప్పారు. అన్ని విధాల ప్రాధాన్యత లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గానికి ప్రాధాన్యత ఉంటుందని ఆయన చెప్పారు. పార్టీ అధిష్టానం సూచించిన విధంగా ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని ప్రయివేటు ఉపాధ్యాయుడు మృతి



నవతెలంగాణ-చేర్యాల

గుర్తు తెలియని వాహనం ఢీకొని ప్రయివేటు ఉపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన గుర్జకుంట వాగు సమీపంలో చోటుచేసుకుంది. చేర్యాల పట్టణ కేంద్రంలోని ఓ ప్రయివేటు పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న దాసరి ప్రభాకర్ (36) శనివారం రాత్రి చేర్యాల నుంచి తన స్వంత గ్రామం అయిన కొమురవెళ్లి మండలం లెనిన్ నగర్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మార్గమధ్యలో గుర్జకుంట వాగు సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేర్యాల మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చేర్యాల ఎస్ఐ పీ. నీరేష్ తెలిపారు.

లయన్ భవన్ ఆధ్వర్యంలో మెంటల్ వెల్నెస్

నవతెలంగాణ- గజ్వేల్



లయన్స్ భవన్ సికింద్రాబాద్ లో మెంటల్ వెల్నెస్ పైన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వర్క్ షాపు నిర్వహించడం జరిగింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండలం కొడకండ్ల ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ మదునాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రాజెక్ట్ అంశం పూర్వపు విద్యార్థుల కంటే, ఇప్పటి విద్యార్థులు ఎందరో మానసిక స్థితి బాగాలేక, మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఇంటి వాతావరణం బాగాలేకా, తల్లిదండ్రులు ఇంటి వద్దప్రత్యేక శ్రద్ధ లేకపోవడం వల్ల, సెల్ ఫోన్ కు ఎక్కువగా చూసే అలవాటుతో చదవలేక పోతున్నారు. నేటి బాలలే రేపటి పౌరులు కావున వారి భవితవ్యం పైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ ట్రైనింగ్ తర్వాత అన్ని పాఠశాలల్లో ప్రత్యేక శిక్షణ నిర్వహిస్తామని ఇంటర్నేషనల్ మెంబర్ బాబు రావు , రాష్ట్ర మెంబెర్ నాగరాజు, సికింద్రాబాద్ డివిజన్ అమర్నాథ్ జ్యోతి, మధునాల శ్రీనివాస్, రాజశేఖర్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ

5

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 09 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

మార్కెట్ కమిటీల్లో కిసాన్ సెల్ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలి

- సీఎం రేవంత్ రెడ్డిని కోరిన కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



మార్కెట్ కమిటీ చైర్మెన్, డైరెక్టర్‌ల నియామకంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నరసింహారెడ్డి, జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డిలు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. సిద్దిపేట ప్రెస క్లబ్ లో కిసాన్ కాంగ్రెస్ నంగునూరు మండలం అధ్యక్షుడి గా సత్యనారాయణ, జిల్లా సెక్రెటరీగా వెంకటరెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శిగా రాజిరెడ్డిలను నియమిస్తూ నియామక పత్రాలను వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నేతృత్వంలో రెండు లక్షల రుణమాఫీ దశలవారీగా కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నియమించబోయే మార్కెట్ కమిటీలలో కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని సీఎంని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు మైపాల్ రెడ్డి ఎల్లయ్య, రాజారామ్, హరీ, శ్రీనివాసరెడ్డి పలువురు పాల్గొన్నారు.

మురికి కాలువగా మరీనా ఇరిగేషన్ కాలువ

నవతెలంగాణ-తొగుట



మురికి కాలువగా మరీనా ఇరిగేషన్ కాలువ పక్కనే ఇండ్లకు శాపంగా మారింది. మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో 1వ వార్డు లో నిర్మించిన మురికి కాలువ ఇండ్లకు శాపంగా మారిందని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. గతంలో కొత్త చెరువు నుంచి ఈ కాలువ ఉంది. ఈ కాలువ ద్వారా పంట పొలాలు నీరు పారించి రైతులు పంటలు పండిం చుకునేవారు. వర్షాభావ పరిస్థితులు అనుకూలించక వర్షాలు సరిగా పడకపోవడంతో పంట పొలాలను నీరు అందే పరిస్థితి లేదు. వర్షాలు కురిసిన సమయంలో గ్రామానికి దిగువన కాలువ ఉండడంతో వర్షపు నీరు ఇందులోకి వెళ్ళేది. ఇంతకు మునుపు మట్టి కాలువ ఉండేది. వర్షం నీరు చేరిన కాలువలో ఇంకిపోయేవి, భారీగా నీళ్ల వస్తే కాలువకు గండ్లు పడి కింది వైపునకు వెళ్ళేవి. 5 ఏళ్ల క్రితం గ్రామానికి సంబంధించిన మురికి కాలువలను నిర్మాణం చేసి ఈ నీటి కాలువలోకి కలిపారు. అంతేకాకుండా నీటి కాలువకు సైతం కాంక్రీట్‌తో కొత్తగా నిర్మించారు. ఈ నిర్మాణం చేసిన కాలువలోతుగా ఉండడం, ముందు వెనుక కాలువ ఎత్తుగా ఉండడం వల్ల ఆ కాలువలోనే నీళ్లు నిల్వ ఉంటున్నవి. చిన్నపాటి వర్షానికి కూడా మోరిలో నుంచి మురికి నీళ్ల ఇండ్లలోకి వస్తున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ముందు వెనుక భాగం కాలువ పూడిక మట్టి తీయ క నిరు ముందుకు ప్రవహించడానికి వీలు లేకుండా పోయింది. సమస్యను పరిష్కరించాలని అధికారు లను కోరగా అది నీటిపారుదల కాలువ అని దానికి మేమేమీ చేయలేము పంచాయతీ రాజ్ శాఖ అధికారులు అంటున్నారు. నీటిపారుదల అధి కారులను అడిగితే పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన అంటూ తప్పించుకుంటున్నారు. గతంలో ఇది ఇరిగేషన్ కాలువ ఐతే మురికి నీటి కాలువ నిర్మాణానికి అనుమతులు ఎలా మంజూరు చేశారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారులు కొంతమేర పూడిక తీసిన సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మోరి నిండా ఎప్పుడు మురికి నీరు ఉండడంతో విపరీతంగా దోమలు పెరిగి రోగాలపాలవుతున్నము వాపోతున్నారు.

- ఉపాధి హామీ పనుల్లో కాలువ పూడిక తీయాలి.
- అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు కల్లెపు భాను చందర్.

కాలనీలో చాలామంది చిన్నపిల్లలు ఉన్నారని వారు కాలువలో పడే ప్రమాదము లేకపోలేదని సూచించారు. వెంటనే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని మురికి నీరు నిల్వ ఉండకుండా చేయాలని అన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్ల నుంచి వడ్డెర కాలనీ వరకు కాలువ పూడిక తీస్తే ఈ సమస్యకు పరిష్కారం అవుతుందని అన్నారు.

అమర జవాన్ కుటుంబానికి అండగా ఉంటాం

- రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



దేశ సరిహద్దు భద్రత కోసం తన జీవితాన్ని దేశానికి అంకితంచేసిన మహోన్నత వ్యక్తి శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని రాష్ట్ర సైనిక వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం అమరజవాన్ గుండారం శ్రీనివాస్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి, ఆయన స్వగ్రామం గజ్వేల్ మండలం రిమ్మనగూడ దశదిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ చేసే సైనికులకు ఏదైనా జరుగుతే సభ్య సమాజం మొత్తం వారి కుటుంబాలకు అండగా ఉండాలన్నారు. మృతి చెందిన విషయం తెలుసుకొని సొసైటీ సభ్యులతో కలిసి శ్రీనివాస్ ఫోటోకి పూలమాల అర్పించి వారికి నివాళులు అర్పించడం జరిగిందన్నారు. ఆర్మీలో అతి కష్టంగా భావించే పారా కమాండో కోర్సు చేయడం ఈ జిల్లాకే గర్వకారణమని తెలిపారు. భౌతికంగా శ్రీనివాస్ జీవించి లేకపోయినా వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండదండగా ఉంటామని భరోసా కల్పించమన్నారు. బీజేపీ జిల్లా ఎక్స్ ఆర్మీ సెల్ కన్వీనర్ నీల చంద్రం మాట్లాడుతూ మరణించిన జవాన్ శ్రీనివాస్ కుటుంబానికి దేశభక్తితో కూడిన మానవతావాదులు అందరూ అండగా నిల్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సైనిక్ వెల్ఫేర్, గ్రామస్థులు, పాల్గొన్నారు

సలాక్ పూర్ బీరప్ప ఆలయంలో చోరీ

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని సలాక్ పూర్, గ్రామంలో బీరప్ప కామరాతి ఆలయంలో ఆదివారం చోరీ జరిగినట్లు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సలాక్ పూర్ గ్రామంలో కురుమ కులస్తులు ఏర్పరచుకున్న బీరప్ప కామరాతి ఆలయంలో ఆదివారం గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు ఆలయ పూజారి దిడ్డిగా యాదగిరి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆలయ పూజారి ఈనెల ఒకటో తేదీన ఆలయంలో పూజలు చేసి ఆలయానికి తాళం వేసి వెళ్ళాడు. కూతురు పెళ్లి ఉండడం వల్ల వారం రోజులపాటు ఆలయానికి రాలేదని ఆయన తెలిపారు. ఆదివారం రోజు ఉదయం ఏడు గంటలకు వచ్చి ఆలయం వద్ద చూడగా గేటుకు తాళం తీసి ఉందని. లోపలికి వెళ్లి చూడడంతో ఉండి లేకపోవడంతో కురుమ కులస్తులకు అతను తెలపడంతో చుట్టుపక్కల వెతకగా ఆలయం పక్కన హుండీ పగలగొట్టి ఉంది. హుండీలోని రూ.10వేల గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మాజీ సర్పంచ్ కరుణాకర్‌ను పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే

నవతెలంగాణ- రాయపోల్



రోడ్డు ప్రమాదంలో గాయాల పాలై చికిత్స పొందుతున్న ఆరేపల్లి తాజా మాజీ సర్పంచ్ కరుణాకర్ ను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. శనివారం రాత్రి హైదరాబాద్ హెలాలి స్టిక్ ఆస్పత్రిలో పరమర్శిం చారు. రాయపోల్ మండల ంలోని ఆరేపల్లి గ్రామంలో శనివారం రోడ్డుమీద నడుచుకుంటూ వెళ్తున్న తాజా మాజీ సర్పంచ్ కరుణాకర్‌ను అజాగ్రత్తగా అతివేగంగా వెనుక నుంచి ద్విచక్ర వాహనం వచ్చి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయాలపాలైన కరుణాకర్‌ను చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని హెలాలిస్టిక్ ఆస్పత్రి తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. పూర్తిగా కోలుకునేంతవరకు చికిత్స తీసుకోవాలని ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని వైద్యుల సలహా మేరకు మందులు వాడాలి అన్నారు.

భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షులుగా ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-రాయపోల్



రాయపోల్ మండల భారతీయ కిసాన్ సంఘ్ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన గల్వ ఉపేందర్ రెడ్డిని ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు కూరెల్లి జస్వంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయపోల్ మండల కేంద్రంలో నూతన కమిటీని ప్రకటించారు. రాయపోల్ మండల భారతీయ కిసాన్ సంఘ్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు జీడిపల్లి బాల్ రెడ్డి, కార్యదర్శి సోమని ఇస్తారితో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గల్వ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోసం తనవంతుగా బాధ్యతాయుతంగా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి సమస్య వచ్చిన భారతీయ కిసాన్ సంఘ్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లభించే వరకు పోరాడుతామని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి మండల భారతీయ కిసాన్ సంఘ్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు జస్వంత్ రెడ్డి, రాష్ట్ర నాయకత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు గాడి పల్లి అరుణ, మామిడిపల్లి రేణుక, మహేందర్ రెడ్డి, శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

మందుబాబులకు నిలయంగా రైతు వేదికలు..!

- దుబ్బాక, అక్బర్ పేట భూంపల్లి మండలాల్లో ఆలస్యంగా వెలుగులోకి-కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- సిగరేట్లు, మద్యం ప్రియులకు అడ్డాగా మారిన వైనం
- అధికారుల పని తీరుపై మండిపడుతున్న రైతులు
- ఉన్నతాధికారులు పట్టించుకోవాలని వినతులు



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ఒకప్పుడు రైతన్నలు సాగులో సమస్యలు వస్తే వ్యవసాయాధికారులను కలవాలంటే మండలానికో, జిల్లా కేంద్రానికి వెళ్ళాల్సివచ్చేది. దీంతో రైతులపై ఆర్థిక భారం, సమయాభావం వారిపై ఎక్కువగా పడేది. వ్యవసాయాధికారులు సాగులో అధునాతన పద్దతులు, యంత్రీకరణ, చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలంటే వేదికలు దొరకడం కష్టతరం. వీటన్నింటిని గుర్తించిన గత ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ సహాయంతో సుమారు రూ.22 లక్షలు ఖర్చు చేసి రైతు వేదికలను అందుబాటులోకి తీసుకొచ్చింది. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన పథకాలను, బహుళ ప్రయోజనాలు తెలుసుకోవడానికి ఆ రైతు వేదికలకు వెళ్ళాలంటే మొహమాటం పడుతున్నారు. అధికారుల పని తీరు ఉన్నతాధికారులు పర్యవేక్షణ లోపమే ఇందుకు నిదర్శనమని పలు రైతు సంఘాల నాయకులు, అన్నదాతలు అభిప్రాయపడుతున్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారుతున్నా వైనం

గత ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా 127 రైతు వేదికలను ఏర్పాటు చేసింది. ఐతే ఈ రైతు వేదికల్లో ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను రైతులకు వివరించేందుకు అలాగే వారికి ఎదురయ్యే సమస్యలను అధికారులు గుర్తించి వాటిని పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన వేదికనే రైతు వేదిక. ఈ రైతు వేదికలో రైతులు ఏ కాలంలో ఏ పంటలు వేసి అధిక లాభాలు గడించాలో, పంటలు పండించే సమయంలో వారు ఎదుర్కొనే సమస్యలపై ఈ వేదికలో చర్చించడానికి ఆస్కారం ఉంది. రైతుల్లో కలిగే సందేహాలను అధికారులు నివృత్తి చెయ్యాల్సిన బాధ్యత మండల వ్యవసాయ అధికారి, గ్రామ వ్యవసాయధికారిదే. గ్రామాల్లో ఏర్పాటు చేసిన రైతువేదికలపై అధికారులు పూర్తీ స్థాయిలో ద్రుష్టి సారించక పోవడంతో కొన్ని చోట్ల దుమ్ము, ధూళిని తలపిస్తుండగా మరికొన్ని చోట్ల మందుబాబులకు అడ్డగా తయారవుతున్నాయి. ఈ ఏడాదిలో జిల్లాలో ఇలాంటి ఘటనలు తరుచూ జరుగుతున్నా, మంగళవారం దుబ్బాక మండల పరిధిలోని పెద్ద గుండవెల్లి గ్రామంలో, అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలో పోతారెడ్డి పేట గ్రామాల్లోని రైతు వేదికలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిత్యం రాత్రుల వేళ ఈ వేదిక మద్యం ప్రియులకు మత్తు పానీయాలు సేవించడానికి, సిగరెట్లు కాల్చడానికి, పాన్‌పరాకులు తినడానికి కేంద్రంగా మారింది. ఈ సంఘటన స్థలాన్ని చూస్తేనే తెలుస్తోంది అధికారుల పనితీరు. అధికార పార్టీకి చెందిన స్థానిక కాంగ్రెస్ నాయకులు సైతం సందర్శించకపోవడం చర్చనీయాంశం మారింది. మరోవైపు అధికారులు కన్నెత్తి చూడని కారణంగా రైతు వేదిక అసాంఘిక కార్యక్రమాలకు వేదికలుగా మారుతున్నాయని రైతులు, పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

అధికారులు స్థానికంగా లేక పోవడమే



అధికారులు స్థానికంగా లేక పోవడమే ప్రధాన కారణంగా రైతు వేదికలు మందు బాబులకు అడ్డగా మారుతున్నాయి. గ్రామాల్లో అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేసిన ఆ దాఖలాలు లేవు. పంటలపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించకపోవడంతో పాటు జిల్లాలో మీటింగుల పేరుతో కొంతవరకు వాయిదాలు వేస్తున్నారు. తాజాగా రుణమాఫీ కానీ రైతుల నుంచి వివరాలు సేకరించడానికి రైతు వేదికల్లో దరఖాస్తులు తీసుకుంటున్నారు. ఇలాంటి సమస్యలు, సంఘటనలు జరగకుండా అధి కారులు పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- ఏఐకేఎస్ జిల్లా నాయకులు తిరుపతి రెడ్డి

గ్రామాల్లో బెల్ట్ షాపులు మూసివేయాలి

గ్రామాల్లో మందుబాబులకు దేవాలయాలు, ఊరికి దూరంగా ఉన్న రైతు వేదికలు, ప్రభుత్వ కార్యాల యాలు, పల్లె ప్రకృతి వనలు నిలయంగా మారుతున్నాయి. ఎలాంటి పర్మిషన్ లేకుండా గ్రామాల్లో బెల్ట్ షాపులు వెలవడంతో కిరాణం, హోటళ్ళు నిర్వాహకులు జోరుగా మద్యం విక్రయాలు జరపడంతో యువత మత్తు పానీయాలకు బానిసలుగా మారి ఉజ్వల భవిష్యత్తును సర్వనాశనం చేసుకుంటున్నారు. ఇకనైనా పోలీసు అధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారులు గ్రామాల్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్ట్ షాపులను మూసివేసి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

-పెద్దగుండవెల్లి, పోతారెడ్డి పేట గ్రామస్తులు

పల్లె తనపు ఆనవాలు - 'చెన్న రాజు' కవిత్వం

- పలుకుబడుల భాషకు పట్టం
- పల్లె పలుకుబడులే అతని కవిత
- సాహిత్యంలో రాణిస్తున్న యువకవి చెన్న రాజు





నవతెలంగాణ- రాయపోల్

దౌల్తాబాద్ మండల పరిధిలోని శౌరిపూర్ గ్రామానికి చెందిన చెన్న రాజు బాల్యం నుంచి సాహిత్యం పట్ల మక్కువతో రచనలు చేయడం ప్రారంభించాడు. ప్రాథమిక విద్యాభ్యాసం గ్రామంలోనే పూర్తి చేసిన రాజు, ఆరవ తరగతి నుంచి డిగ్రీ వరకు సిద్దిపేటలో విద్యాభ్యాసం కొనసాగించాడు. సిద్దిపేట ప్రభుత్వ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు ప్రముఖ సాహితీవేత్త రామగిరి శివకుమార్ శర్మ ప్రభావంతో కవితలు రాయడం ప్రారంభించాడు రాజు. పదవ తరగతి చదువుతున్న సందర్భంలో తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం వారు నిర్వహించిన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం పొందాడు. అక్కడి నుంచి స్ఫూర్తితో రచనలు ప్రారంభించిన రాజు 2015 ఏడాదిలో "సురువు" అని కవిత సంపుటి విలువరించాడు. సిద్దిపేట డిగ్రీ కళాశాలలో చదువుతున్న సమయంలో ప్రముఖ తెలంగాణ కవి, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు నందిని సిద్ధారెడ్డి పరిచయంతో వచన కవిత్వంలో ఓనమాలు నేర్చుకున్నాడు. తెలంగాణ యాస భాషలను అలవోకగా కవిత్వం అల్లుతు సాహితీ ప్రపంచంలో తెలంగాణ యాసకు గౌరవం కల్పించడంలో పాత్ర పోషిస్తున్నాడు. చెన్న రాజు రాసిన 'సురువు' కవితా సంపుటి నిండా తెలంగాణ యాస తొనికిసలాడుతుంది. ప్రపంచీకరణ వృక్షం కింద విధ్వంసమైన పల్లెల వల పోతను అక్షరాలలో నిక్షిప్తం చేశాడు. కూలిపోయిన కులవృత్తుల ఆవేదనను కవిత్వ రూపంలో అక్షరబద్ధం చేశాడు. సమాజంలో అసమానతలను, తెలంగాణ సంస్కృతి గొప్పతనాన్ని తనదైన యాసలో కవిత్వీకరించాడు. తన కవిత్వం నిండా మాండలిక భాషకు పట్టం కట్టాడు. ప్రపంచీకరణ వటవృక్షం కింద ఆధునీకీకరణ పల్లెను ఎలా వ్యాపారమయం చేసిందో ఆ వ్యాపార మాయను కంటి ముందే చూసి కవిత్వమల్లిండు.

తెలంగాణ భాషకు శ్వాస వంటిది యాస. తెలంగాణ భాషకు ప్రత్యేక లక్షణంగా, ప్రత్యేక గుర్తింపు రావడానికి ప్రధాన కారణంగా ఇక్కడి యాసనే ప్రధాన కారణం. గతంలో నిరాదరణకు గురై, అవహేళన పాలైన యాస నేడు స్వరాష్ట్రంలో తనదైన అస్తిత్వాన్ని నిల్పుకొని గౌరవాన్ని పొందుతుంది. తెలంగాణ యాసను ప్రపంచానికి పరిచయం చేసిన మహాకవి కాళోజీ నారాయణరావు. బడి పలుకుల భాష కాదు- పలుకుబడుల భాష కావాలని నినదించిన కవి కాళోజీ. ఆయన జయంతి రోజును తెలంగాణ ప్రభుత్వం మాండలిక భాషా దినోత్సవంగా నిర్వహిస్తోంది. తెలంగాణ యాస భాషలను తన అక్షరాలలో నిక్షిప్తం చేస్తూ సాహిత్య ప్రస్థానంలో ముందుకు సాగుతున్న యువ కవి చెన్న రాజు గురించి తెలంగాణ మాండలిక భాషా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

" ఔ మనం మారిపోయినం
మాడ్రన్‌గా అయిపోయినం
శాన మారిపోయినం
బాయిల నీళ్లు బాటిళ్లలో పోసుకొని తాగుతున్నం
మనసేన్ల పండిన పంటలు
రిలయన్స్ వానికి అప్పజెప్పి
వాడుగ అవిటికే స్టిక్కర్ వేసి అమ్మితే
ఫ్రెష్ సరుకనుకొని తింటున్నాం"...

అని వ్యంగ్యంగా మాడ్రానైజేషన్ను వెక్కిరించగలిగిండు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మరుగున పడిన చరిత్ర తవ్వితీయాల్సిన ఆవశ్యకత గురించి కవిత్వం రాసిండు. చరిత్ర పునర్నిర్మాణ ఆవశ్యకతను చాటి చెప్పిండు.



" నా మట్టి పునర్నిర్మాణం కోరుకుంటుంది
సింధు ఎల్లమ్మ జీవితాన్ని
తెరమీద వీక్షించాలనుకుంటుంది
మిద్దె రాములు కీర్తిని
ప్రపంచానికి చాటాలనుకుంటుంది "

అంటూ ఉమ్మడి పాలనలో చరిత్ర అడుగున పడిపోయిన తెలంగాణ మహనీయుల స్మృతులను తెరలు తెరలుగా గుర్తుచేస్తాడు.

"ఎట్లొచ్చే బిడ్డా
నీ నోట్లో కెళ్ళి
ఏం సంపాదించావు అని"

అంటూ పల్లెల్లో వృద్ధాప్యంలో కుమిలిపోతున్న పల్లె తల్లుల గోసను తన అక్షరాలలో నిక్షిప్తం చేశాడు రాజు.

ఆప్యాయత లేని అనుబంధాల నడుమ పట్నం బతుకులలో ఉన్న విషాదాన్ని, అవసరానికి పలకరించే బంధాల చీకటి ముసుగుల్ని చూసి కలత చెంది పల్లె అనుబంధాలను ఆత్మీయతలను గుర్తు చేసుకుని కవిత్వం ప్రవహించింది.

"కారం లేని కూరలు తిని తిని
నా నోరు మన ఊరి చెరువు లాగా ఎండిపోయింది అమ్మ"

అంటూ అమ్మ చేతి వంటకు ప్రేమకు దూరమై పట్నంలో కాలమెల్లదీస్తున్న తరుణాన్ని అక్షర బద్ధం చేసి ఆవేదన చెందుతాడి కవి

2016 సురువు పుస్తక ముద్రణకు తెలంగాణ విశ్వవిద్యాల నుంచి ఆర్థిక సహాయం పొందాడు

పేదరికంలో పుట్టి ఉన్నత విద్యలు అభ్యసించి సాహితీ ప్రస్థానంలో తనకంటూ గుర్తింపును సొంతం చేసుకుంటూ ముందుకు సాగుతున్నాడు. ఆధునిక కాలంలో అంతరించిపోతున్న మానవ సంబంధాలను, తెలుగు భాషను, తెలంగాణకే తలమానికమైన యాసను తన కవిత్వంలో కవిత్వీకరిస్తూ భాషా పరిరక్షణలో తనదైన పాత్రను పోషిస్తున్నాడు. పల్లె పలుకుబడులే తన పెట్టుబడిగా కవితలు రాస్తున్న "చెన్న రాజు" మరో కవిత సంపుటి త్వరలో వెలువరించడానికి సమాయత్తమవుతున్నాడు.

30 ఏళ్ల తోర్నాల చరిత్ర స్మారక స్తూపం

- దొరల వెట్టి చాకిరి నుంచి ఎర్ర జెండా బాట
- నక్సలైట్లకు అమరులకు స్థూపాలే నిదర్శనం
- ప్రతి ఇంటికో ఇటుక తెచ్చి స్తూపం నిర్మించాం
- రోడ్డు నిర్మాణంలో తొలగిస్తాం అంటున్న ఆర్‌అండ్‌బీ అధికారులు
- పూర్వీకుల ఉద్యమ పోరాటం చరిత్రను గుర్తుగా భావిస్తాం
- తొలగించవద్దని అడ్డుకుంటున్న గ్రామస్తులు



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

స్తూపం కొలతలు
ఎత్తు: 25 ఫీట్లు,
వెడల్పు10 ఫీట్లు,
లోతు 14 ఫీట్లు,
స్టెప్పులు 4,
గుర్తు- సుత్తి కొడవలి,
నిర్మాణానికి పట్టిన సమయం- 30 రోజులు.

చరిత్ర గడచిన కాలంలో జరిగిన సంఘటనలను మార్పులను విషయాలను భవిష్యత్ తరాలకు తెలియజేయడానికి పూర్వీకులు చిత్రాల ద్వారా, బొమ్మల ద్వారా, రాతపూర్వకంగా, కట్టడాల ద్వారా, నిర్మాణాల ద్వారా, విషయాలను తెలియపరిచేవారు. దానిలో భాగంగానే తోర్నాల గ్రామ చరిత్రను తెలియజేసేది స్మారక స్తూపం. సిద్దిపేట జిల్లా రూరల్ మండల పరిధిలోని తోర్నాల గ్రామంలో నక్సలైట్ కమ్యూనిస్టు గ్రామస్తులు కలిసి సిద్దిపేట నుంచి మెదక్ వెళ్లేదారిలో రోడ్డుకు మధ్యలో స్మారక స్తూపం 1989లో ఏర్పాటు చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వాముల పెత్తందారుల దొరల వెట్టి చాకిరి నుంచి విముక్తి కొరకు గ్రామాన్ని విడిచి అడవి బాట పట్టారు. అడవిలో మావోయిస్టులతో ఉంటూ ఎర్రజెండా స్ఫూర్తిగా తీసుకొని ప్రజలను చైతన్యం చేయడానికి గ్రామల వైపు రావడం జరిగిందని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి రాడికల్ స్టూడెంట్ ఉమ్మడి జిల్లాలో పర్యటించి ఎక్కడైతే అనగారిన వర్గాల ప్రజల భూములు దొరల ఆధీనంలో ఉన్నాయో వాటిని గుర్తించి వారి నుంచి పేద ప్రజలకు పంచి పెట్టాలని ఉద్దేశంతో రావడం జరిగింది అని తెలిపారు. మురళీమోహన్, సుధాకర్, జనార్దన్ ,బిక్షపతి బయలుదేరి గ్రామ గ్రామాన తిరుగుతూ మహిళలను చైతన్యపరిచి రైతాంగ సంఘాల ఏర్పరిచి రైతులను ఏకదాటి తీసుకొచ్చి దొరలకు వ్యతిరేకంగా పోరాడేవారు. అది గమనించిన పోలీసులు వారిని 1979లో గిరాయిపల్లి అడవుల్లో చెట్టుకు కట్టేసి పోలీసులు ఎన్ కౌంటర్ చేశారు. గ్రామానికి వారికి దగ్గర సంబంధం ఉండడంతో వారికి గుర్తుగా ప్రతి ఒక్కరూ ఇంటికొక ఇటుకను తీసుకొచ్చి ప్రతి ఒక్కరి హస్తంతో నిర్మించామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రి హయాంలో స్థూపాలను నిర్మించుకోవచ్చు అని చెప్పింది. రాడికల్ పార్టీ వారు ఎక్కడైతే నక్సలైట్లు చనిపోతారో అక్కడ స్థూపాన్ని నిర్మించాలని ఆదేశాలు జారీ చేశారు. అప్పటి నుంచి నక్సలైట్లు బయటకు వచ్చి ప్రతి గ్రామంలో అమరులైన స్ఫూర్తిగా స్తూపాలను నిర్మించిన మొదలుపెట్టారు. అది గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం నక్సలైట్లు అందరూ బయటకు రావడంతో పోలీస్ వారు వాళ్ల మీద కాల్పులు జరిపారు. దేశంలో ఎక్కడైతే మావోయిస్టుల మీద చనిపోయిన వారు ఉంటారు. వారికి గుర్తు స్మృతిగా ఏర్పాటు చేశారు. ప్రాణాలు పోయిన రక్తమే ఎర్రజెండా స్ఫూర్తిగా తీసుకొని స్థూపాన్ని ఏర్పాటు చేశామని మరికొందరు తెలిపారు. తోర్నాల గ్రామంలో దొరల వ్యతిరేకంగా పోరాడి దాదాపు 70 ఎకరాల భూమిని ప్రజలకు తిరిగి స్వాధీనం చేసుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నక్సలైట్లు అంతం చేయడానికి తయారైన్నాడని అది గమనించిన కొంతమంది లొంగిపోయారని మరికొంతమంది ఉద్యమంలో ఉంటూ ప్రాణాలర్పించారని చెప్పారు. శ్రమపడి కట్టింది చరిత్రగా నిలిచిపోతుందని తెలియజేశారు. స్థూపాన్ని కూల్ చేస్తే చరిత్ర మాయమవుతుందని ప్రశ్నించే గొంతుగా మూగబోతుందని స్థూపం ధైర్య సాహసాలను తెలుపుతుందని అన్నారు. గతంలో స్థూపాన్ని కూల్చడానికి ప్రయత్నించిన చాలా సందర్భాలు ఉన్నాయని ప్రజలు వ్యతిరేకించడంతో ప్రభుత్వమే వెనుకకు తిరిగి వెళ్లిందని అన్నారు. 30ఏళ్ల నుంచి స్థూపం ముట్టుకోవడానికి భయపడేవారని ఉద్యమానికి గుర్తులుగా ఉంటుంది నలుగురు పేరు మీద నాలుగు స్టెప్పులు నిర్మించారని చరిత్ర చెబుతుంది. దానిపై కార్మిక కర్షక గుర్తుగా సుత్తి కొడవలి పెట్టారని తెలిపారు. ప్రతి ఏడాది జెండా దానిపైన ఎగరవేద్దామని అన్నారు. ఇప్పుడు రోడ్డు నిర్మాణం విస్తీర్ణం భాగంగా ప్రభుత్వం స్థూపాన్ని కూలగొట్టడానికి వస్తే గ్రామ ప్రజల స్వచ్ఛందంగా అడ్డుకున్నారు. గతంలో మంత్రి హరీశ్ రావుకు తొలగించవద్దని వినతిపత్రం కూడా గ్రామస్తులు అందజేశారు. ప్రజలు కట్టిన స్థూపాన్ని నిర్మించుకుంటే దాని ప్రభుత్వం కూలగొట్టద్దని కోరారు. స్థూపం అమరుల రక్త నిదర్శనగా ఎర్రజెండా గుర్తుగా ఉన్నదని తెలిపారు. స్థూపాన్ని గ్రామ చరిత్రను స్మృతిగా అభివృద్ధిగా భావిస్తాం అని తెలిపారు.

ఎర్రజెండా కనిపిస్తే ఆమడ దూరం

గ్రామాల్లో పేద ప్రజల భూములు దొరల ఆధీనంలో ఉండవి పరిపాలన అతడే చూసేవాడు. దౌర్జన్యంగా భూములు లాక్కొని ప్రజలును కూలీలుగా మార్చుకొని బానిసగా వెట్టి చాకిరి చేయించుకునేవారు. దొరల ఆధీనంలో ఉన్న భూములు పేద ప్రజలకు ఇవ్వడానికి పీపుల్స్ వారు ప్రజలకు చైతన్యపరిచి అండగా నిలబడి పెత్తందారుల ఉన్నటువంటి భూమిలో ఎర్రజెండా పాతి ప్రజలకు పంచేవారని అన్నారు. అప్పుడు ఎర్రజెండా ఎక్కడైతే కనిపిస్తదో అక్కడ ఏ దొర కూడా కన్నెత్తి చూడపోనని భూమి వదిలిపెట్టి వెళ్లేవారని అన్నారు. ఇప్పుడు ప్రజలు భూమిని సాగు చేసుకుని సొంత హక్కుగా మార్చుకున్నారు . అప్పటినుంచి ప్రజలు రక్షణగా ఎర్రజెండాను భావిస్తారని తెలిపారు.

కూలగొడితే ప్రభుత్వమే నిర్మించాలి



దళిత బలహీన అట్టడుగు వర్గాల కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన అమరవీరుల జ్ఞాపకార్థకంగా నిర్మించుకున్న స్థూపాన్ని కూలగొట్టడం సరికాదని అన్నారు . జాతీయ రహదారి నిర్మాణంలో రాజకీయ ఒత్తిళ్ల ఉన్నచోట స్థలాన్నికు కుదించుకుంటారని సామాన్య మానవుడి వద్ద స్థలాన్ని పెంచుకుంటూ పనులు చేపడుతున్నారని అన్నారు. గతంలో హుస్నాబాద్‌లో ఉన్నటువంటి అమరవీల స్థూపాన్ని పోలీసులు కాల్పులు జరిపి కులగొట్టారు. మళ్లీ అదే ప్రభుత్వం పునర్నిర్మాణం చేపడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అమరవీరుల స్థూపాన్ని కాపాడాలని తోరణాల గ్రామ జ్ఞాపకార్థకంగా స్తూపాన్ని సూచిస్తుందని అన్నారు. స్థూపాన్ని కూలగొడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని పోరాటం మళ్లీ ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు.

స్నేహితుని కుటుంబానికి అండగా చిన్ననాటి మిత్రులు

నవతెలంగాణ-గజ్వేల్



తోటి మిత్రుని కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచారు. ప్రజ్ఞాపూర్ గ్రామానికి చెందిన చెర్ల(జాల) రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, తోటి చిన్ననాటి మిత్రులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుటుంబానికి రూ.52 వేలు ఫిక్స్ డిపాజిట్ రూపంలో అందజేశారు. రమేష్ కుటుంబానికి పూర్తి స్థాయిలో అండగా ఉంటానని భరోసా కల్పించారు. పిల్లల చదువుకు తమ వంతు సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. రమేష్ మిత్రులు కాటు రాజు, మధుసూదన్ రెడ్డి, మహ్మద్ షరీఫ్, గరిదాసు నవీన్ కుమార్, తదితరులున్నారు.

మండల కేంద్రంలో కొండచిలువ కలకలం

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలో కొండచిలువ శనివారం కలకలం రేపింది.రాత్రి సమయంలో కరీంనగర్ ప్రధాన రోడ్డుపై కొండచిలువ సంచరిస్తుండడం పలువురిని భయభ్రాంతులకు గురి చేసింది.స్థానికులు కొండచిలువ కోసం గాలించిన ఫలితం లేకపోవడంతో సంబంధిత అధికారులు స్పందించి కొండచిలువ భారి నుండి రక్షించాలని పరిసర ప్రాంతాల ప్రజలు ఆదివారం విజ్ఞప్తి చేశారు.

మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు
- సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ



నవ తెలంగాణ- గజ్వేల్

మట్టితో చేసిన గణపతులను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు భారత ప్రభుత్వం ద్వారా జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు కోరారు. గజ్వేల్ లో సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి గణపతులను ప్రతిష్టించడం ద్వారా చెరువులు, నీటి వనరులు కలుషితం కాకుండా కాపాడ వచ్చు అన్నారు.స్వచ్ఛంద సంస్థలు యువజన సంఘాలు పర్యావరణ పరిరక్షణ కోసం కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గోలి సంతోష్, గుంటిపల్లి కుమార్, మంత్తూరి నాగరాజు,నరేష్, ప్రశాంత్,సాత్విక్, శ్రీవైభవ్ పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన వడ్యానం పరమేష్, గత కొద్ది రోజుల క్రితం మృతి చెందడంతో అదే గ్రామంలో జడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో 1996-97 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి. మృతుని కుమార్తెకు రూ.6వేల ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బైరగోని మురళి, బట్టర కరుణాకర్, కూరెళ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో వడ్డెర సంఘం, శివాజీ యూత్, యువగలం యూత్, బాబు జగ్జీవన్ రామ్ యూత్ వారు ఏర్పాటు చేసిన వినాయకుని మండపాల వద్ద పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆ విఘ్నేశ్వరుడిని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. విఘ్నేశ్వరుని ఊరేగింపులో వినాయక నిమర్జనం రోజు మీరందరూ కూడా జాగ్రత్త వహించి చెరువులు కుంటలు నిండి ఉన్నాయి. చిన్నపిల్లలను ఇంటి వద్ద ఉంచాలి, యువత అందరూ కూడా జాగ్రత్త వహిస్తూ నిమర్జనం చేసి క్షేమంగా ఇల్లు చేరాలని సూచించారు. గ్రామానికి ఆహ్వానించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు బండి శ్రీకాంత్, సంపంగి అశోక్ వివిధ సంఘల నాయకులు, యువత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి వేడుకలు



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్‌లో ఆర్ అండ్ ఆర్ కాలనీ మల్లన్న సాగర్ ముంపు ప్రాంతం పల్లె పహాడ్ గ్రామంలో ముదిరాజ్ సంఘం శివాజీ యూత్ ఆధ్వర్యంలో గణపతి మండపం ఏర్పాటుచేసి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రెండవ రోజు ఆర్ అండ్ ఆర్ కాలనీ ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు చింతకింది శ్రీనివాస్ దంపతులు వినాయక మండపంలో పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గణపతి అనుగ్రహంతో అందరూ బాగుండాలని, మల్లన్న సాగర్ ప్రాజెక్టు కట్టకముందు పల్లె పహాడ్ గ్రామంలో ఎంతో సంతోషంగా గణపతి నవరాత్రి వేడుకలు నిర్వహించుకునే వారమనవ, ఆర్ అండ్ ఆర్ కాలనీలో కూడా గణపతి నవరాత్రి వేడుకలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులకు సరైన ఉపాధి లేక కొంతమందికి ప్యాకేజీలు రాక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గణపతి నిమర్జనం చేసే చెరువు వద్ద క్రేన్ , విద్యుత్ లైట్లు ఏర్పాటుచేసి గణేష్ నిమర్జనానికి ప్రభుత్వం సహకరించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ సభ్యులు సిహెచ్ మధు, కరుణాకర్, విజయ్, శ్రీనాథ్, రఘు, సంతోష్, మధు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కురుస్తున్న వర్షాలకు స్తంభించిన జనజీవనం

- అడ్డ కూలీలకు, చిరు వ్యాపారులపై ప్రభావం
- పాక్షికంగా దెబ్బతిన్న పంటలు, పాత ఇండ్లు.
- గజ్వేల్లో పర్యటించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి





నవతెలంగాణ-గజ్వేల్

జిల్లాలో 5 రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించిపోతుంది. చిరు వ్యాపారులపై పెద్ద ప్రభావం చూపింది. అడ్డ కూలీలకు ఉపాధి లేకుండా పోయింది. వర్షం మూలంగా పనులు కొనసాగడం లేదు. గజ్వేల్‌కు గ్రామాల నుంచి వచ్చే కూలీలు ఇంటి వద్దనే ఉంటున్నారు. ప్రధాన రోడ్లు కూడళ్ళు నిత్యం జనంతోనే కిటకిటలాడే పరిస్థితులు ప్రస్తుతం కురుస్తున్న వర్షంతో కూడలి, ప్రధాన రోడ్లు బందును తలపిస్తున్నాయి. పాత ఇండ్లు, మరికొన్నిచోట్ల పంటలు నష్టపోయాయి. మంగళవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో పంప్ హౌస్, పంటలను ఆయన పరిశీలించారు. ఏకతాటిగా కురుస్తున్న వానలతో ప్రజలు కుదేలు అవుతున్నారు. మున్సిపల్ పరిధిలోని చెరువులు కుంటలు కొంత దెబ్బతినే లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారి రోడ్లపైకి భారీ వర్షం నీరు చేరడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. మంగళ̆వారం ముసురు ప్రభావం జోరుగా వుంది. నిత్య కూలీలకు, చిరు వ్యాపారులకు ముసురుతో వ్యాపారాలు నిలిచిపోయాయి. గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, చేర్యాల, కుక్కునూరు పల్లి, కొమరవెల్లి, కొండపాక, హుస్నాబాద్ ప్రాంతంలో పట్టణాల్లో చేసుకుంటున్న కూలినాల్ని కార్మికులు ఇంటిలోనే ఉంటు న్నారు. దీంతో ఉపాధి లేక ఇబ్బందులు గురవు తున్నారు. ఐదు రోజులుగా పనులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఐదు రోజులుగా కురుస్తున్న వర్షంతో పరిస్థితి ఒకసారిగా మారింది. పంటలపై ఆశలు చిగురిస్తున్నాయి. నీటిమట్టాలు అమాంతం పెరిగి పెరిగాయి జలవనరులు నిండుకుండలా తొలుకుతున్నాయి. గజ్వేల్, వర్గల్ ,ములుగు, మర్కుక్, తదితర ప్రాంతాల్లో పాక్షికంగా దెబ్బతిన్నాయి. గజ్వేల్ మున్సిపల్ పరిధిలో అనేక చోట పాత ఇండ్లు కూలిపోయాయి. అంతేకాకుండా పాత ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రహరీ కూడా కూలిపోయింది. వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు నష్టాలు నివారణ చర్యలు చేపడుతుండగా మరోపక్క నష్టాన్ని అంచనా వేస్తున్నారు. గజ్వేల్ , దౌల్తాబాద్ మండలంలో వర్షం ఎక్కువ ప్రభావం చూపింది. పత్తి పూత దశలో నేల రాలుతుంది. వ్యవసాయ అధికారులు పర్యటన చేస్తున్నారు.

35 చెరువుల వరకు చేరుకున్న నీటి నిల్వ

సిద్దిపేట జిల్లాలో కురుస్తున్న ఐదు రోజులుగా వర్షానికి 35 చెరువుల వరకు నీటి నిలువ చేరుకుంది. సిద్దిపేట జిల్లాలో 271 చెరువులు, కుంటలు ఉన్నాయి. ఇందులో 32 శాతం మేరకు మత్తడి దుంకుతున్నాయి. చెక్కు డ్యాములు మత్తడి దుంకుతున్నాయి.

జిల్లాలో..

సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, సిద్దిపేట, హుస్నాబాద్, దుబ్బా క, పాత నియోజకవర్గం చేర్యాల ప్రాంతంలో పాక్షికంగా కూలిన ఇండ్లు 123, విద్యుత్ స్తంభాలు 35 వరకు దెబ్బతిన్నాయి. సుమారు 6 ట్రాన్స్ఫారంలో దెబ్బతిన్నాయి.

పంటలు..

సిద్దిపేట జిల్లాలో వరి పంట సుమారు 700 ఎకరాల పంట దెబ్బతిన్నది. ఈ పంట 500 మంది రైతులకు సంబంధించింది. మొక్కజొన్న 120 ఎకరాలు దెబ్బతినగా సుమారు 80 మంది రైతులకు సంబంధించిన పంటగా అధికారులు గుర్తించారు. పత్తి పంట సుమారు 800 ఎకరాలు దెబ్బతినగా 410 మంది రైతులు పంటగా గుర్తించారు. ఇంకా ఇందులో మంగళవారం లెక్కలు వెయ్యలేకపోయారు. ఇంకా నష్టం ఎక్కువగా ఉంటుందని రైతులు, వ్యవసాయ అధికారులు భావిస్తున్నారు.

గజ్వేల్ ప్రాంతంలో..

ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గజ్వేల్ ప్రాంతంలో మొక్కజొన్న, పత్తి పంట, వరి పొలాల్లోకి వర్షం నీరు చేరుతుంది. గజ్వేల్ వ్యవసాయ అధికారి బాబు నాయక్, మండల వ్యవసాయ అధికారి నాగరాజు పంట పొలాలు పరిశీలించి రైతులకు పలు సూచన సలహాలు అందిస్తున్నారు. మున్సిపల్ పరిధిలోని గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు చేరుతుంది. వెంట వెంటనే మున్సిపల్ సిబ్బంది అధికారులు అప్రమత్తమై చర్యలు తీసుకుంటున్నారు.

కొలువుదీరిన గణనాథులు



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో శనివారం రాత్రి వినాయక చవితి సందర్భంగా గణనాథులు కొలువుదీరాయి. ఒక్కొక్క వార్డులు సుమారు 10 వరకు ఏర్పాటు చేసుకున్నారు. స్థానిక పోలీసులు ఇందులో కొన్నిటికి అనుమతి ఇవ్వగా చిన్నారులు ప్రత్యేకంగా అక్కడక్కడ ఏర్పాటు చేసుకున్నారు. చిన్నవి పెద్దవి కలిపి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో రెండు వందల విగ్రహాల వరకు ఉండవచ్చని నిర్వాకులు చెప్తున్నారు. పోలీసులు భారీ బందోబస్తు నిఘా ఏర్పాటు చేశారు. ప్రశాంతంగా వినాయక చవితి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని రెవిన్యూ, పోలీస్, మున్సిపల్ శాఖ అధికారులు పలుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసి వినాయక మండపం ఉత్సవ కమిటీకి అవగాహన కల్పించి అనుమతులు ఇచ్చారు. పోలీసులు సైతం ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేసి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని అన్ని విగ్రహాల వద్ద నిఘా ఉంచేలా చర్యలు తీసుకుంటున్నారు. తొమ్మిది రాత్రులు ప్రత్యేక కార్యక్రమాల్ని నిర్వహించేందుకు నిర్వాకులు ఏర్పాటు చేసుకున్నారు. అంతేకాకుండా మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నరసయ్య, సిద్దిపేట జిల్లా యూత్ నాయకులు నేతి చిన్న సంతోష్ కుమార్ తదితరులు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కుల సంఘాలు భారీ సంఖ్యలో గణనాథాలను ఏర్పాటు చేశారు.

కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు ఆధ్వర్యంలో అన్నదాన

- సిరి యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 19వ వార్డు భరత్ నగర్ కాలనీలో సిరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19వ వార్డు భరత్ నగర్ గణపతి మండపం అద్భుతంగా ఏర్పాటు చేశారని సిరి యూత్ అసోసియేషన్ వారు అభినందనీయులు మొదటిరోజు అన్నదాన కార్యక్రమానికి నాకు అవకాశం రావడం దైవ కృప అని గణపతి అనుగ్రహంతో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్సీ సంతోష్, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు, సిరి యూత్ సభ్యులు, భరత్ నగర్ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకుందాం

- బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా ఘనంగా నిర్వహించుకుందామని బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 19 వ వార్డులో గణనాథుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేందుకు వినాయక మండపాల అసోసియేషన్ కృషి చేయాలన్నారు. చిత్తశుద్ధితో నవరాత్రులను పూర్తి చేసుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నవరాత్రి ఉత్సవ కమిటీ చూసుకోవాలన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వాహకులు ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు గుంటుకు శిరీష రాజు, గంగిశెట్టి చందన రవీందర్, వాసవి క్లబ్ అధ్యక్షులు జగ్గయ్య గారి శేఖర్ తదితరులు ఉన్నారు.

గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థి కుటుంబానికి ఆర్థిక భరోసా



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థి కుటుంబానికి పాఠశాల పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామానికి చెందిన ఎర్రల చంటి గత కొద్ది రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న తనతో పాటు చదువుకున్న కోహెడ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు వారి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. అలాగే రూ.50 వేల ఆర్థిక సాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. 2005-06 సంవత్సరం 10వ తరగతి వరకు హాస్టల్‌లో చదివిన అందరితో కలుపుగోలుగా ఉండేవాడని గుర్తు చేసుకున్నారు. కోహెడ గురుకుల పాఠశాలలో చదువుకున్న విద్యార్థుల కోసం కోహెడ గురుకుల సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తామని, ఎవరికి ఏ ఆపద వచ్చిన సంక్షేమ నిధి నుంచి ఆర్థిక సహాయం అందిస్తూ వారి కుటుంబాలకు భరోసాగా ఉంటామన్నారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో కోహెడ హాస్టల్ పూర్వ విద్యార్థుల బృందం ఆరే శరత్, జేరిపోతుల జనార్దన్, మేడి శ్రీనివాస్, ఆరేపల్లి కిరణ్, లంకదాసరి కళ్యాణ్, పెద్దెల్లి మహిపాల్, కౌటం శేఖర్, కనగండ్ల అజయ్, జక్కనపల్లి రాజులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు



నవతెలంగాణ-రాయపోల్

వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని శనివారం రాయపోల్, దౌల్తాబాద్ మండలాల పరిధిలోని అన్ని గ్రామాల్లో వాడ వాడలో విఘ్నేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో మండపాలలో ప్రతిష్టించారు. మండపాలను విద్యుత్ కాంతుల దీపాలతోటి మామిడి తోరణాలు అరటి ఆకులు పూలమాలలతో అంగరంగ వైభవంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఉదయం, సాయంత్రం ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో భజనలు, భక్తి పాటల తోటి ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. పోలీస్ శాఖ వారు శాంతిభద్రతలు, అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా జాగ్రత్త నిబంధనలు పాటించే విధంగా ఏర్పాట్లు చేయాలని వినాయక విగ్రహ ఉత్సవ కమిటీలకు సూచించడం జరిగింది. కావున భక్తులు అన్నీ జాగ్రత్తలు తీసుకుంటూ గ్రామాలలో వినా యక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు.